


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 223 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 19 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :223 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 19 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## థాంక్యూ వెరీ మచ్ రామ్మోహన్ నాయుడు

- ఇటీవల విశాఖ నుంచి విమాన సర్వీసులపై గంటా అసంతృప్తి
- అమరావతి వెళ్లాలంటే హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోందని వ్యాఖ్యలు
- నెల రోజుల్లోపు విమాన సర్వీసులు పునరుద్ధరిస్తామన్న కేంద్రమంత్రి రామ్మోహన్
- రామ్మోహన్ ప్రకటనపై గంటా హర్షం



వివరాలు 2లో..

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి



- గుంటూరులోని రియలెస్టేట్ వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించిన రఘురామ
- రతన్ టాటా గొప్ప మానవతావాది అని కొనియాడిన డిప్యూటీ స్పీకర్
- ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే మోదీకి లేఖ రాశానని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటాను అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించాలని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కోరారు. గుంటూరులోని ఓ రియలెస్టేట్ సంస్థ

వివరాలు 2లో..

## ఇలాంటివి మరో 100 కేసులు పెట్టినా భయపడను

- టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయని తప్పుడు ప్రచారం చేశారంటూ భూమనపై కేసు
- విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానన్న భూమన
- ఏ తప్పు జరిగినా ప్రశ్నిస్తూనే ఉంటానని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు చనిపోయాయని అసత్య ప్రచారం చేశారంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. బీజేపీ నేత, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో భూమన మాట్లాడుతూ... ఒక్క కేసు కాదు, ఇలాంటివి మరో 100 కేసులు పెట్టుకున్నా తాను భయపడనని అన్నారు. వ్యక్తిగత దాడులు, వ్యక్తిత్వ హననాలు చేస్తే భయపడతాం అనుకుంటే అది మీ భ్రమ మాత్రమేనని చెప్పారు. మీ తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటానని... ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మీరు పెట్టే కేసుల వల్ల తాను ధర్మం వైపు నిలబడకపోవడం అనేది జరగదని భూమన అన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాలు చేశానని...

వివరాలు 2లో..

## 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు

- ప్రతి నెల 3వ శనివారం ఏపీలో స్వచ్ఛ ఆంధ్ర
- ఒక్కో నెల ఒక్కో థీమ్
- ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శని వారం నాడు జరుపుకుంటున్నాం. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివం తంగా

వివరాలు 2లో..

# ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ

- భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు
- స్వాగతించిన పవన్ కల్యాణ్
- భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి
- మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధృవీకరణ అవసరం లేదని వివరణ



పెన్ పవర్ డెస్క్:భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసా న్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం... నలుగురు ఏపీ వాసుల దుర్మరణం!

పెన్ పవర్ డెస్క్:కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో నలుగురు ఏపీ వాసులు దుర్మరణం చెందారు. వంతెన గోడను వాహనం బలంగా ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.

వివరాలు 2లో..




## ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

- సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయిన నక్సలైట్లు
- లొంగిపోయిన వారిలో 9 మంది మహిళలు
- 12 మందిపై రూ.40 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 22 మంది మావోయి స్టులు సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 12 మందిపై రూ. 40 లక్షల రివార్డు ఉందని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ వెల్లడించారు. వీరంతా పలు హింసాత్మక, విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నట్లు తెలిపారు.లొంగిపోయిన వారిలో మావోయిస్టు మిలిటరీ డిప్యూటీ కమాండర్ ముచాకి జోగా, అతని భార్య, స్క్వాడ్ సభ్యురాలు ముచాకీ జోగి ఉన్నారని తెలిపారు. వీరిపై రూ. 8 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు దేవే, దుధి భుద్రాలపై ఒక్కొక్కరిపై రూ. 5 లక్షల రివార్డు ఉందని తెలిపారు.మరో ఏడుగురిపై రూ. 2 లక్షల రివార్డు, ఒకరిపై రూ.50 వేల రివార్డు ఉందని వెల్లడించారు. వీరందరికీ ఒక్కొక్కరికి

వివరాలు 2లో..

### సిట్ విచారణ అనంతరం విజయసాయి రెడ్డి ప్రెస్ మీట్...

## కీలక విషయాలు వెల్లడి!

- విజయసాయిని 3 గంటల పాటు విచారించిన సిట్
- తనను నాలుగు ప్రశ్నలు అడిగారన్న విజయసాయి
- రెండు కంపెనీలకు రుణం ఇప్పించానని చెప్పానని వెల్లడి
- లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ ఎవరనేది రాజ్ కసిరెడ్డినే అడగాలన్న విజయసాయి
- ఎంపీ పదవి కావాలని తాను ఎప్పుడూ అడగలేదని వ్యాఖ్య

వివరాలు 2లో..



## కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డుమ్మా కొట్టిన రాజాసింగ్!



- హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై కిషన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- హైదరాబాద్ లో ఏకైక బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ గైర్హాజరు
- కొంత కాలంగా కిషన్ రెడ్డికి, రాజాసింగ్ కు మధ్య విభేదాలు!

పెన్ పవర్ డెస్క్:పరిస్థితులు చూస్తుంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి, ఎమ్మెల్యే రాజాసింగ్ కు మధ్య దూరం పెరుగుతున్నట్టే కనిపిస్తోంది. తాజాగా బీజేపీలో అసంతృప్తి మరోసారి బయటపడింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికపై జరిగిన సమావేశానికి రాజాసింగ్ డుమ్మా కొట్టారు.

వివరాలు 2లో..

### వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని

## డ్రామాలు ఆడుతున్నారు

- టీటీడీ గోశాలలో వయసు రీత్యా, అనారోగ్యంతో 44 ఆవులు చనిపోయాయన్న సత్యకుమార్
- దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయన్న మంత్రి
- లిక్కర్ స్కామ్ లో అందరి పేర్లు బయటకు వస్తాయని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేతలపై బీజేపీ నేత, ఏపీ మంత్రి సత్యకుమార్ మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. టీటీడీ గోశాల వంటి సున్నితమైన అంశాన్ని కూడా వైసీపీ నేతలు రాజకీయాల్లోకి లాగారంటూ ఆయన మండిపడ్డారు. గత మూడు నెలల కాలంలో 44 ఆవులు చనిపోయాయనేది నిజమేనని... వయసు రీత్యా,

వివరాలు 2లో..

## అప్పుడు సైబరాబాద్‌పై ఉగ్రదాడికి కుట్ర

### ఎన్ఐఏ నివేదికలో కీలక విషయాలు

- హెడ్లీని గతంలో విచారించిన ఎన్ఐఏ
- ఉగ్రదాడుల ప్రణాళికలో భాగంగా పలుమార్లు భారత్‌కు వచ్చినట్లు వెల్లడి
- ఉగ్రదాడికి సంబంధించి రాజ్‌కోట్ చమురుశుద్ధి కర్మాగారం, సైబరాబాద్ ఉన్నట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్‌లో ఉగ్రదాడికి లష్కరే తోయిబా (ఎల్ఈటీ) కుట్ర పన్నిందని, ముంబై పేలుళ్ల ప్రధాన సూత్రధారుల్లో ఒకడైన డేవిడ్ హెడ్లీ వెల్లడించినట్లు ఎన్ఐఏ నివేదిక పేర్కొంది. ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ విచారిస్తోంది. ఎన్ఐఏ గతంలోనే హెడ్లీని విచారించింది. ఈ విచారణలో హెడ్లీ సంచలన విషయాలు

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# నాగబాబు ఆశలు నెరవేరేట్లు లేవుగా?

జనసేన నేత నాగబాబుకు మంత్రి పదవి అందనంత దూరంలోనే ఉంది. ఆయనకు అస్సలు మంత్రి పదవి వస్తుందా? రాదా? అన్నది అనుమానం ఇప్పుడు అందరిలోనూ బయలుదేరింది. ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయనకు మంత్రి పదవి వస్తుందని, పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెబుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారెవరైనా సరే పదవులు వస్తాయని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ చెప్పిన దాని ప్రకారం ఉగాది నాటికే నాగబాబు మంత్రి పదవి లభిస్తుందని చెప్పారు. అయితే ఉగాది వెళ్లిపోయినా ఇప్పటి వరకూ నాగబాబు మంత్రి పదవిపై ఊసే లేదు.

**వరస కార్యక్రమాలతో...**

పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి సింగపూర్ లో ప్రమాదం జరగడం, తర్వాత ఆయన వెన్ను నొప్పితో బాధపడుతుండటంతో పాటు కొన్ని సమస్యలతో నాగబాబు మంత్రి పదవి మరికొన్నాళ్లు వాయిదా పడినట్లు తెలిసింది. దీంతో పాటు చంద్రబాబు నాయుడు కూడా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి పదిహేడో తేదీ నుంచి ఐదు రోజుల పాటు యూరప్ పర్యటనలో ఉంటారు. చంద్రబాబు తన 75వ పుట్టిన రోజు వేడుకలను జరుపుకునేందుకు వెళు తున్నారు. దీంతో పాటు వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోదీ పర్యటన అమరావతిలో ఉండనుంది. అంటే మే మొదటి వారం వరకూ నాగబాబు మంత్రి పదవి గురించి ఆలోచన చేసే అవకాశం ఉండకపోవచ్చు.

**పిఠాపురం నియోజకవర్గంలో...**

నాగబాబును పిఠాపురం నియోజకవర్గానికి పంపిన పవన్ కల్యాణ్ అక్కడ పరిస్థితులను చక్కబెట్టాలని భావిస్తున్నారని తెలిసింది. మంత్రి పదవిలో ఉంటే పిఠాపురంలో మరింతగా రాజకీయ ఇబ్బందులు ఎదురవుతాయన్న ఆలోచన కూడా పవన్ చేస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్సీగా ఉండి పిఠాపురంలో అన్నీ చక్కబెట్టేందుకు నాగబాబు సేవలను ఉపయోగించుకుంటే మంచిదని పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు కూడాచెబుతున్నాయి. అందుకే పవన్ కల్యాణ్ కూడా మంత్రి పదవి విషయంలో చంద్రబాబు వద్ద పట్టుబట్టడం లేదని, నిజంగా మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే వెంటనే చంద్రబాబుతో మాట్లాడి గవర్నర్ అపాయింట్ మెంట్ తీసుకుని ప్రమాణ స్వీకారం చేయించేవారంటున్నారు.

**జిల్లాల పర్యటనలకు...**

కుటుంబంలో ఇద్దరు మంత్రివర్గంలో ఉంటే పార్టీని బలోపేతం చేయడం కుదరదని కూడా పవన్ కల్యాణ్ భావిస్తున్నారని అంటున్నారు. అందుకే నాగబాబుకు పిఠాపురం బాధ్యతలను అప్పగించి తాను జిల్లాల పర్యటనలు చేయించాలన్న ఉద్దేశ్యంతో పవన్ కల్యాణ్ ఉన్నట్లు చెబుతున్నారు. ఏమాత్రం పవన్ కల్యాణ్ కు ఆలోచన ఉన్నా వెంటనే మంత్రి పదవి విషయం చంద్రబాబు వద్ద ప్రస్తావించే వారంటున్నారు. దీంతో పాటు ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిపితే చంద్రబాబుకు కూడా తలనొప్పిగా ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వస్తున్న నేపథ్యంలో నాగబాబుకు మంత్రి పదవి ఇప్పట్లో లేనట్లేనన్న

## సిట్ విచారణ అనంతరం విజయసాయి రెడ్డి ప్రెస్ మీట్...

# కీలక విషయాలు వెల్లడి!

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సిట్ విచారణ ముగిసింది. దాదాపు 3 గంటల పాటు ఆయనను సిట్ అధికారులు విచారించారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనను సిట్ అధికారులు నాలుగు విషయాల గురించి అడిగారని తెలిపారు. తాను ఇచ్చిన సమాధానాలతో వారు తృప్తి చెందారనే అనుకుంటున్నానని చెప్పారు. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి అడిగారని... ఆ రెండు సమావేశాలు ఎక్కడ జరిగాయి, ఏం చర్చించారు, ఎవరెవరు పాల్గొన్నారని అడిగారని విజయసాయి తెలిపారు. తొలి సమావేశం హైదరాబాద్ లో, రెండో సమావేశం విజయవాడలో జరిగిందని... సమావేశాల్లో లిక్కర్ పాలసీపై చర్చించామని చెప్పానని వెల్లడించారు. ఈ సమావేశాల్లో వాసుదేవరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, సత్య ప్రసాద్, సజ్జల శ్రీధర్ పాల్గొన్నారని చెప్పానని తెలిపారు. కిట్ బ్యాగ్స్ గురించి అడిగితే తెలియదని చెప్పానని అన్నారు. ఏ కంపెనీలనైనా సిఫారసు చేశారా? అని అడిగారని... రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పానని తెలిపారు. అదాన్ డిస్టిలరీకి రూ. 60 కోట్లు, డీకార్ట్ కంపెనీకి రూ. 40 కోట్ల రుణం 12 శాతం వడ్డీతో ఇప్పించానని... నిధుల వినియోగం గురించి తనకు తెలియదని చెప్పానని అన్నారు. ఆ ఫండ్స్ ఎలా వాడుకున్నారు, ఎలా రీఫండ్ చేశారనే విషయం రాజ్ కసిరెడ్డి మాత్రమే చెప్పగలరని తెలిపానని వెల్లడించారు.

మద్యం అమ్మకాల విషయంలో తాను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని చెప్పానని తెలిపారు. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో తనకు తెలియదని చెప్పానని అన్నారు. అన్ని ప్రశ్నలకు రాజ్ కసిరెడ్డే సరైన సమాధానాలు చెబుతారని చెప్పానని తెలిపారు. రాజ్ కసిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నిస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయని, విచారణకు మళ్లీ ఎప్పుడు పిలిచినా వస్తానని చెప్పానని తెలిపారు. లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ ఎవరనేది రాజ్ కసిరెడ్డినే అడగాలని విజయసాయి చెప్పారు. 2017-18లో పార్టీలోకి రాజ్ కసిరెడ్డి వచ్చారని... ఆయన చాలా తెలివైన క్రిమినల్ అని అన్నారు. ఆయన అలాంటి వాడు కాదనే తాను అయన్ను ఎంకరేజ్ చేశానని తెలిపారు. ఆయనకు ఎన్ఆర్ఐ విభాగం, ఆ తర్వాత ప్రశాంత్ కిశోర్ బాధ్యతలను అప్పగించానని... కానీ ఆయన పార్టీని, ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. జగన్ పక్కనున్న కోటరీ తనపై లేనిపోనివి చెప్పి ఆయన మనసు మార్చిందని విజయసాయి మండిపడ్డారు. కోటరీ వేధింపులు భరించలేకపోయానని...

వారి వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డానని చెప్పారు. వైసీపీలో తన నెంబర్ టూ స్థానం 2 వేల స్థానానికి పడిపోయిందని అన్నారు. వ్యవసాయం చేసుకుంటున్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని కొందరు వ్యాఖ్యానిస్తున్నారని... తాను ఎంపీ పదవి కావాలని ఎప్పుడూ అడగలేదని చెప్పారు. తాను అడగకుండానే తనకు రాజ్యసభ పదవి వచ్చిందని తెలిపారు. మళ్లీ రాజకీయాల్లోకి రావాలనుకుంటే తనకు ఇతరుల అనుమతి అవసరం లేదని... ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు రాజకీయాల్లోకి వస్తానని అన్నారు. వారి సొంత న్యూస్ ఛానల్లో తనపై వ్యంగ్యంగా కథనాలు రాస్తున్నారని విమర్శించారు.

## వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని

# డ్రామాలు ఆడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

అనారోగ్య కారణాలతో అవి మృతి చెందాయని చెప్పారు. వేల ఆవులు ఉన్న చోట ఇలాంటి మరణాలు సహజమేనని అన్నారు. గోశాలలో ఏం జరుగుతోందో చూపిస్తాం రమ్మంటే రాకుండా వైసీపీ నేతలు ఇంటి దగ్గర పడుకుని డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. మడకశిరలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. క్విడ్ ప్రోకోలో భాగంగా దాల్మియా సిమెంట్స్ నుంచి జగన్ కు హవాలా మార్గంలో రూ. 720 కోట్లు వచ్చాయని... అందుకే దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని సత్యకుమార్ అన్నారు. మదనపల్లిలో రికార్డుల దహనం కేసులో కూడా అన్ని విషయాలు బయటకు వస్తాయని చెప్పారు. తిరుమల కల్తీ నెయ్యి, వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ లో ఎవరెవరు ఉన్నారో అందరి పేర్లు బయటకు వస్తాయని అన్నారు. కోడికత్తి, బాబాయ్ గుండెపోటు విషయాల్లో వైసీపీ ఎలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేసిందో అందరికీ తెలుసని చెప్పారు.

# థాంక్యూ వెరీ మచ్ రామ్మోహన్ నాయుడు

**పెన్ పవర్ డెస్క్:** ఇటీవల విశాఖ నుంచి విజయవాడకు మార్నింగ్ ఫ్లైట్స్ రద్దు చేయడం వల్ల... విశాఖ నుంచి అమరావతి రావాలంటే హైదరాబాద్ మీదుగా తిరిగి రావాల్సి వస్తోందని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ... విశాఖ నుంచి కొన్ని సాంకేతిక కారణాలతో ఆగిపోయిన అన్ని దేశీయ, విదేశీ విమాన సర్వీసులను నెల రోజుల్లోపు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలోని ప్రతి విమానాశ్రయానికి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాజాగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటన పట్ల గంటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. థాంక్యూ వెరీ మచ్ రామ్మోహన్ నాయుడు... అంటూ కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక కారణాలతో విశాఖ నుంచి ఆగిపోయిన అన్ని దేశీయ, విదేశీ విమానాలను నెలరోజుల్లోపు పునరుద్ధరిస్తామని, దీనిపై విమాన నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్న మీ ప్రకటన విశాఖ విమాన ప్రయాణికుల్లో ఆనందం నింపిందని గంటా తెలిపారు. మీ చొరవతో ఐటీ, టూరిజం, ఫార్మా తదితర కీలక రంగాల్లో వ్యాపార కార్యకలాపాలకు ఊతమిచ్చేలా భవిష్యత్ లో ఎయిర్ కనెక్టివిటీ పెరగాలని, కొత్త సర్వీసులు ప్రవేశపెట్టాలని ఆశిస్తున్నాం అని గంటా సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను

# వెల్లడించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి.

'రెడ్యూస్, రీయూజ్,

రీ సైకిల్" అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## కాకాణిని పట్టించిన వారికి బహుమతి ఇస్తా:

# సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బంపర్ ఆఫర్

### కాకాణి ఎక్కడున్నాడో తెలియడం లేదన్న సోమిరెడ్డి

### పిరికిపందలా దాక్కున్నాడని ఎద్దేవా

### మంత్రులుగా పనిచేసిన వాళ్లు ఇలా పారిపోతారని అనుకోలేదని వ్యాఖ్య



క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, అక్రమ రావాణా కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ పరారీలో ఉన్న సంగతి తెలిసిందే. నెల రోజులుగా ఆయన ఆచూకీ తెలియడం లేదు. ఆయన కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ఇలా పలు ప్రాంతాల్లో పోలీసులు గాలిస్తున్నారు. ఆయన బంధువులు, స్నేహితుల ఇళ్లపై కూడా నిఘా పెట్టారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బంపర్ ఆఫర్ ప్రకటించారు. కాకాణి గోవర్ధనన్ ఎక్కడున్నారో తెలియడం లేదని... కాకాణి ఆచూకీ చెప్పిన వారికి బహుమతి ఇస్తానని సోమిరెడ్డి చెప్పారు. వైసీపీ వాళ్లు అయినా సరే ఆయన ఆచూకీ చెపితే వారికి కాకాణి ఇంటి పక్కన ఉన్న కరోనా హౌస్ ను బహుమతిగా ఇద్దామని అనుకుంటున్నానని చెప్పారు. పోలీసుల చొక్కాలు విప్పుతానని కాకాణి అన్నాడని, సవాళ్లు విసిరాడని, తొడలు కొట్టాడని... ఇప్పుడు ఎక్కడున్నాడని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. పిరికిపందలా దాక్కున్నాడని అన్నారు. కాకాణి దర్శనమిస్తే చూడాలని ఉందని... మంత్రులుగా పని చేసిన వాళ్లు పిరికివాళ్ల మాదిరి ఇలా పారిపోతారని అనుకోలేదని దెప్పిపొడిచారు. వల్లభనేని వంశీ కూడా పెద్ద తప్పు చేశాడని... జగన్ కు ఏ మాత్రం మానవత్వం ఉన్నా వల్లభనేని వంశీ తప్పుగా మాట్లాడినప్పుడే చర్యలు తీసుకోవాల్సిందని అన్నారు.

## అప్పుడు సైబరాబాద్‌పై ఉగ్రదాడికి కుట్ర

## ఎన్ఏఐ నివేదికలో కీలక విషయాలు

- మొదటి పేజీ తరువాయి

వెల్లడించినట్లు ఎన్ఐఏ నివేదిక ద్వారా తెలుస్తోంది. తాను ఎల్ఈటీతో కలిసి పనిచేసినట్లు డేవిడ్ హెడ్లీ వెల్లడించాడు. ఉగ్రదాడుల ప్రణాళికలో భాగంగా పలుమార్లు భారత్ వచ్చినట్లు చెప్పాడు. లష్కరే తోయిబాలో తాను ఆయుధాలు వాడటానికి సంబంధించి మూడు నెలల పాటు శిక్షణ తీసుకున్నట్లు తెలిపాడు. భారత్‌లో జరగబోయే ఉగ్రదాడులకు సంబంధించి ఎల్ఈటీ సభ్యులు చూపించిన మ్యాప్‌లో రాజ్‌కోట్‌లోని చమురుశుద్ధి కర్మాగారం, హైదరాబాద్‌లోని సైబరాబాద్ ఉన్నట్లు పేర్కొన్నాడు. భారత్‌కు తనను పంపాలని లష్కరే తోయిబా భావించినప్పుడు హైదరాబాద్, నాగపూర్, కోల్‌కతా, పుణే, బెంగళూరు నగరాలపై చర్చ జరిగిందని చెప్పాడు. చివరకి పర్యాటకుడిగా ముంబై పంపించి, అక్కడ రెక్కీ నిర్వహించి దాడికి పాల్పడినట్లు వెల్లడించాడు.

## కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డుమ్మా కొట్టిన రాజాసింగ్!

- మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ లో బీజేపీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఈ సమావేశానికి గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. కొన్ని రోజులుగా కిషన్ రెడ్డికి, రాజాసింగ్ మధ్య విభేదాలు కొనసాగుతున్నట్టు పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. అన్ని కులాలు, వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ బీజేపీ అని... కానీ, పార్టీ రాష్ట్ర నాయకత్వం కేవలం ఒక వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేలా రాజకీయాలు చేస్తోందని రాజాసింగ్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్ష హోదాలో ఉన్న కిషన్ రెడ్డి కొందరికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఇటీవల ఆయన వ్యాఖ్యానించారు. కొన్నేళ్లుగా పార్టీలో సీనియర్లు పేరుకుపోయారని... వారిని వెంటనే పార్టీ నుంచి పంపిస్తే తప్ప పరిస్థితిలో మార్పు రాదని ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## కర్ణాటకలో ఘోర రోడ్డుప్రమాదం...

## నలుగురు ఏపీ వాసుల దుర్మరణం!

- మొదటి పేజీ తరువాయి

మృతులందరూ హిందూపురానికి చెందినవారే. మృతులను నాగరాజు, నాగభూషణ్, సోమ, మురళిగా గుర్తించారు. వీరు హిందూపురం నుంచి కర్ణాటకలోని యాద్గిర్ జిల్లా షహార్‌పూర్ వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో డ్రైవర్ ఆనంద్ గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గబ్బూర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇలాంటివి మరో 100 కేసులు

## పెట్టినా భయపడను

- మొదటి పేజీ తరువాయి

ఏ తప్పు జరిగినా తాను నిలదీస్తూనే ఉంటానని చెప్పారు.

తప్పుడు హామీలు ఇచ్చి మీరు అధికారంలోకి వచ్చారని... 10 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని అన్నారు. మీ పాలనలో జరిగే తప్పులను ప్రశ్నించకపోతే అది పాపం అవుతుందని వ్యాఖ్యానించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని మీరు చేస్తున్న రాజకీయాలను హిందువులు, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది

## మావోయిస్టుల లొంగుబాటు

- మొదటి పేజీ తరువాయి

రూ. 50,000 ఆర్థిక సహాయం అందించినట్లు వెల్లడించారు. వీరికి ప్రభుత్వ పునరావాస పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు.

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి

- మొదటి పేజీ తరువాయి

నూతన వెంచర్ లో రతన్ టాటా విగ్రహాన్ని రఘురామ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని, గొప్ప మానవతావాది అని కొనియాడారు.

విద్య, వైద్య రంగాల్లో రతన్ టాటా ఎనలేని సేవలను అందించారని రఘురామ అన్నారు. దేశానికి, దేశ ప్రజలకు ఆయన అందించిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని చెప్పారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని తాను నాలుగేళ్ల క్రితమే ప్రధాని మోదీకి లేఖ రాశానని తెలిపారు. ఆయనకు భారతరత్న ఇచ్చినా, ఇవ్వకపోయినా... ప్రతి భారతీయుడి గుండెలో ఆయన రత్నమేనని అన్నారు. ఏ రియలెస్టేట్ వెంచర్ లోనైనా దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహాన్ని పెట్టారని అభినందించారు.

# చంద్రబాబు మరిన్ని ఘనతలు అందుకోవాలి

**రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు**



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 18 :**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఢిల్లీలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంలో నారా లోకేష్ ,నారా భువనేశ్వరి,కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దంపతులు,రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ మన నాయకుడు చంద్రబాబు దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యంతో,రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిపథంలో నడుపుతూ మరిన్ని ఘనతలు అందుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



# ఇసుక సరఫరా విధానంపై ఏజెన్సీస్ జవాబుదారీతనం కలిగి ఉండాలి

– జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 18:
రానున్న వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో డెసిల్టేషన్, ఓపెన్ రిచెస్, సెమీ మెకానైజ్డ్ పాయింట్స్ ద్వారా త్రవ్వకాలు చేపట్టి 12 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను 45 రోజులలోగా గుర్తించిన స్టాక్ యార్డులలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రామాణిక కార్యాచరణ విధానం అనుసరించి ఇసుక స్టాక్ పాయింట్ ద్వారా ఏజెన్సీస్ వినియోగదారులకు సరఫరా చేసే ఇసుక ధర విషయంలో హేతుబద్ధత తప్పనిసరిగా కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు.
శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇసుక సరఫరా విధానంపై ఏజెన్సీస్ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఆర్డీవోలు ఆర్.కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా మైన్స్ అధికారి డి.ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ బీవీ గిరి లతో కలిసి కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా నిర్మాణాలకి ఎటువంటి ఆటంకం లేకుండా తీసుకునే చర్యలలో భాగంగా జిల్లాలో స్టాక్ యార్డులను గుర్తించి అక్కడ ఇసుక నిల్వలను ఏర్పాటు చెయ్యడం జరుగుతోందని తెలిపారు. ఇందు కోసం ప్రభుత్వం గుర్తించిన లేదా ఏజెన్సీస్ గుర్తించిన స్థలాలలో ఆయా స్టాక్ యార్డు లకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీస్ స్వయంగా స్టాక్ యార్డు లను నిర్వహించేందుకు ముందుకు వొస్తే ఆమేరకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, ఇందుకు సిద్దంగా ఉన్నారా అని కోరగా, స్వయంగా స్టాక్ యార్డు లను నిర్వహించేందుకు ఏజెన్సీస్ ప్రతినిధులు అంగీకారం తెలియజేయడం జరిగింది. రానున్న రెండు రోజులలో ఆమేరకు అంగీకారం, స్థలం వివరాలు వ్రాత పూర్వకంగా తెలియ చేయాలన్నారు. ఆయా భూములకు మార్గదర్శకాలు అనుసరించి అద్దె చెల్లించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియచేశారు. ఏజెన్సీస్ స్వయంగా స్టాక్ యార్డు లను నిర్వహించేందుకు ముందుకు వొస్తే అందుకు అనుగుణంగా ఎన్ఫోర్స్మెంట్, పర్యవేక్షణా వ్యవస్థ ఏర్పాటు చెయ్యడం ముఖ్యం అన్నారు. అదే ప్రభుత్వానికి అందచేస్తే అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. రిజర్వు చేయబడిన ఇసుక నిర్దిష్ట సోర్స్ పాయింట్ వద్ద కార్యకలాపాల ఖర్చు ఆధారంగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ ద్వారా బేస్ రేటును నిర్ణయిస్తుందని, అంతకంటే ఎక్కువ ధరకు వినియోగదారునికి ఇసుక సరఫరా చేయడం ఉల్లంఘన కింద పరిగణన లోనికి తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ధర నిర్ణయించే క్రమంలో మాన్యువల్ రీచ్/ సెమీ–మెకనైజ్డ్ రీచ్/డి–సిల్టేషన్ పాయింట్ ఆధారంగా ఏజెన్సీస్ గతంలో కోట్ చేసిన ధర ఆధారంగా ఉంటుందన్నారు. ఆయా రీచ్ పాయింట్స్ ఆధారంగా ధర భిన్నంగా ఉంటుందన్నారు. వినియోగదారులకు ఇసుకను సరఫరా చేసే తుది ధర బేస్ రేటును అనుసరించి నిర్ణయిస్తామని తెలిపారు. జియో మ్యాపింగ్ ఆధారంగా కాకుండా రీచ్ పాయింట్స్ నుంచి స్టాక్ యార్డు వరకు ఉన్న దూరాన్ని వాస్తవంగా నిర్ధారణ చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.
ఇసుక సరఫరా విధానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి తెలియచేశారు. వివిధ మార్గాలలో ఏజెన్సీస్ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ ఐ వి ఆర్ ఎస్ ద్వారా చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఏదైనా ఒక ఏజెన్సీస్ పై ఫిర్యాదులు వొస్తే వారే జవాబుదారీతనం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. స్టాక్ పాయింట్ నిర్వహణ, అమ్మకాలు విషయంలో నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రజలకు, వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా ఏజెన్సీస్ సరఫరా విధానంలో చక్కటి పనితీరు చూపడం ముఖ్యం అన్నారు. రవాణా ఛార్జీలు నిర్ధారించే విషయంలో మధ్యస్థంగా ధర నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏజెన్సీస్ జవాబుదారీతనం కలిగి ఉండడం, అధికారులు అడిగే అంశాలపై తగిన వివరణ ఇవ్వడం తప్పనిసరి అన్నారు.

# మంత్రి పర్యటన విజయవంతం చేయాలి

జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఏప్రిల్ 18బీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పోలవరం నియోజకవర్గం లో ఈనెల 22, 23 తేదీలలో పర్యటనను విజయవంతం చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. మంత్రి పర్యటన ముఖ్య ఉద్దేశం పోలవరం నిర్వాసితుల యోగక్షేమాలు తెలుసుకోవడం వారితో ముఖాముఖి అవతారని అన్నారు. ప్రాజెక్టు కోసం నిర్వాసితులు స్థితిగతులు తెలుసుకోవడం కోసం మంత్రి పర్యటిస్తారని అన్నారు .ఈ పర్యటనను విజయవంతం చేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.



# నాయకుల చేరిక ఓటమికి బలం: మంత్రి దుర్గేష్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 18:**వైసిపి నుండి కూటమి ప్రభుత్వంలోకి వస్తున్న నాయకుల వల్ల బలం పుంజుకుంటుందని రాష్ట్ర పర్యాటక శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాసం వద్ద పెంటపాడు మండలం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎంపీటీసీలు జనసేన పార్టీ లో చేరిక సందర్భంగా శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా వచ్చే నాయకులు చేరిక కూటమి బలోపేతం కోసమే అన్నారు. కూటమి పాలన నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ప్రతి రైతుకు ధాన్యం తూచిన గంటల వ్యవధిలోనే వారి సొమ్ములు ఖాతాల్లో జమవుతుండడం కూటమి నిబద్ధతకు నిదర్శనం అన్నారు. జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని దీనికోసం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ల నుంచి ప్రతిపాదనలు పంపించమని కోరామని వివరించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జువ్వలపాలెం రోడ్డు, ముత్యాలమ్మ గుడి కి వెళ్లే రోడ్డు, పెద్ద తాడేపల్లి నుంచి జగ్గంపేట వెళ్లే రోడ్ల కోసం రూ. 20 కోట్లు నిధులు తీసుకొచ్చామని ఆ పనులు శరవేగంగా జరుగుతాయని తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ ప్రజల సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. ఎర్ర కాలువపై మాధవరం, కంసాలి పాలెం మధ్య వంతెన నిర్మాణానికి నిధులు వచ్చినూ కాంట్రాక్టర్లు టెండర్లు వేయకపోవడం వల్ల ఆ పనులు వెనక్కి వెళు_న్నాయని త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామన్నారు. తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, నిడదవోలు నియోజకవర్గాల్లో కూడా అభివృద్ధి సంపూర్ణంగా జరిగేందుకు తాను సహకరిస్తామని స్పష్టం చేశారు. ఎక్కడ అవినీతి జరిగినా సహించేది ఉండదని హెచ్చరించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిబద్ధత పాలనకు నాయకులంతా జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు.

**జనసేనలో చేరిన ఎంపీటీసీలు వీరే**

పెంటపాడు– 3 ఎంపీటీసీ దేవా బత్తుల నాగమణి, ఎంపిటిసి తోట నిరీక్షణ రావు, వల్లూరు పల్లి ఎంపీటీసీ దెయ్యం శ్రీనివాసరావు, రాచర్ల ఎంపిటిసి చెంతన శారద, మీన వల్లూరు ఎంపీటీసీ కే దేవికరాణి, బి.కొండేపాడు ఎంపీటీసీ డి.సత్యనారా యణ, రావిపాడు ఎంపిటిసి బొచ్చెల తాతారావు, మోంజిపాడు ఎంపిటిసి నంద్యాల వెంకన్న బాబులకు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నిర్వాసితుల సమస్యలపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల కు వినతి పత్రం

**–అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్**



**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్18.**పోలవరం నిర్వాసితుల సమస్యలపై మరియు మండలంలోని కాచవరం,పోచవరం గ్రామాలు మరూన్ విలేజ్ గా ప్రకటించిన పంచాయతీలను పోలవరం మొదటి 41.15 కాంటూరులో చేర్చాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంప్ కార్యాలయంలో అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ నేతృత్వంలో నిర్వాసితుల బృందం కలసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు కట్ ఆఫ్ డేట్ 2022 ను నిర్ణయించడం మూలంగా చాలా మంది యువతి,యువకులకు 2025 కి 18 నిండిన వారు ప్యాకేజ్ అర్హత కోల్పోవడం వారికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు.కట్ ఆఫ్ డేట్ 2025 వరకు పొడిగించాలని కోరారు.
కూనవరం,విఆర్ పురం, ఎటపాక,చింతూరు మండలాల్లో 2ఏ ల్యాండ్స్ డిసాల్వ్ ల్యాండ్స్ గా ఉన్న వాటినీ క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి ప్రస్తుతం పొజీషన్ లో ఉన్న వారికి పరిహారం మంజూరు చేసి, భూమి పరిహారం ఇప్పించాలని కోరారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ త్వరితగతిన పూర్తి చేసి 2013 భూసేకరణ చట్టం ప్రకారం 23 మౌళిక ప్రాధాన్యత అంశాలతో కూడిన పునరావాస కాలనీలు కట్టించి, ప్రతి సంవత్సరం వచ్చే గోదావరి వరదల నుంచి పోలవరం నిర్వాసితులను విముక్తులను చేయాలని మంత్రి రామానాయుడు కోరారు.ఆయన స్పందించి వెంటనే సంబంధింత అధికారులతో మాట్లాడి కాచవరం మరియు పోచవరం గ్రామాలను ఎందుకు మొదటి కాంటూరులో కలప లేదని వాటి కారణాలు అడిగి తెలుసుకొని,వెంటనే మొదటి 41.15 కాంటూరులో ఈ రెండు పంచాయితీలను కలపాలని కడ కమిషనర్ కు సూచించారు.నిర్వాసితులు మాట్లాడుతూ మా బాధలు, సమస్యలు విని వెంటనే స్పందించి మా రెండూ పంచాయతీలను 41.15 కాంటూరులో కలపాలని ప్రభుత్వానికి లేఖ రాసినందుకు నిర్వాసితులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోచవరం పంచాయితీ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు,మైనారిటీ సెల్ నాయకులు షేక్ సుభాని,కట్టం నాగేశ్వర రావు,పూనం వెంకటేష్,మడకం రామారావు,చంద్రుగొండ ఏడుకొండలు,గారపాటి రాంబాబు,కొయ్యల ముత్తయ్య,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కలప రవాణా అరికట్టాలి



**కూటమి నాయకుల డిమాండ్**

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 18:**అడ్డతీగల మండలం పింజరకొండ గంగవరం మండలంలోని పలు అటవీ ప్రాంతాల నుండి జరుగుచున్న అక్రమ కలప రవాణాను అరికట్టాలని కూటమి నాయకులు టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కనిగిరి రాంబాబు జనసేన అధ్యక్షుడు కే సిద్దు ఆముదాల బంధ ఎంపీటీసీ పండా ఆదినారాయణ తదితరులు డిమాండ్ చేశారు. శుక్రవారం గంగవరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్డతీగల మండలం పింజరికొండ అటవీ ప్రాంతం గంగవరం మండలం ఉయ్యాలమడుగు కుసుమరాయి విడత మామిడి తదితర అటవీ ప్రాంతాల నుండి అడవి దొంగలు అక్రమంగా అడవిని నరికి కలపను రవాణా చేస్తున్నారని వారు ఆరోపించారు ఈ విషయమే అటవీ శాఖలోని ఉన్నత స్థాయి అధికారుల నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు ఫోన్ల ద్వారా సమాచారం అందించిన పట్టించుకోవడం లేదన్నారు . రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు వ్యతిరేకంగా అటవీశాఖ అధికారులు పనిచేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి నివేదిక అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ ,రాఘవరెడ్డి తదితరులున్నారు.



# యువత సన్మార్గంలో నడుచుకోవాలి



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 18:** యువత సన్మార్గంలో నడుచుకోవడమే జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ అన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు శుక్రవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో పోలీసు గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి క్రికెట్ బెట్టింగులు, జూద క్రీడలు లేకుండా చూడాలని, గంజాయి మత్తుకు యువత ఎవరు బానిసలు కాకుండా చూడాలని, మహిళలు మరియు బాలికల రక్షణ విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్స్ ధరించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ఏదైనా అసాంఘిక కార్యక్రమాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు, సర్పంచ్ సుగుణ రావు, సీతారామయ్య,
ఎంపీటీసీ సత్తిబాబు, జనసేన సుంకర శ్రీను, వైస్ సర్పంచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక శక్తి జగన్ రూపంలో ఉంది

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెల్ల రాజేష్ మహాసేన



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 18 :**రాష్ట్రంలో అన్ని మతాలు శాంతి పరస్పర స్నేహ పూర్వకంగా ఉన్నాయని కానీ జగన్ రూపంలోని అరాచకశక్తి వివాదాలు, విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపెల్ల రాజేష్ అన్నారు. అరాచక జగన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాజేష్ సూచించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో రాష్ట్రంలో ఉన్న క్రైస్తవ సోదరులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఒకేసారి 30 కోట్ల రూపాయలు విడుదల చేసి 8427 మంది పాస్టర్లకు 35 కోట్ల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలో జమ చేసిన సందర్భంగా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సరిపెల్ల రాజేష్ ప్రసంగించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా పాస్టర్లకు ఏడు నెలల గౌరవ వేతనం అందించి వారిలో ఆనందాన్ని పెంపొందించారన్నారు. రాష్ట్రంలోని వైసీపీ, జగన్ నేతృత్వంలో టీటీడీ గోశాలలో గోవుల మృతి, వక్ఫ్ బోర్డు, పాస్టర్ ప్రవీణ్ పాస్టర్ ప్రవీణ్ మృతి గురించి అవాస్తవాలాను మాట్లాడి ఈ మూడు మతాలకు చెందిన సోదరుల మధ్య వివాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. రాష్ట్రంలో మత కల్లోలాలు సృష్టించేందుకు వైసీపీ ఎన్నో అక్రమాలు, అరాచకాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం వాటిని సమర్థవంతంగా అనేక రకాలుగా ఎదుర్కొని అడ్డుకట్ట వేసిందన్నారు. ఇక నుండి ప్రజలే వైసీపీ పట్ల అప్రమత్తంగా ఉండి ఎదురు నిలవాలని సూచించారు. వర్గీకరణ విషయంపై రాజేష్ స్పందిస్తూ వర్గీకరణ అనేది టీడీపీ ఎన్నికల హామీలో బాగమని అది నచ్చిన వారు ఓటేశారన్నారు. అయితే మాలలకు ఇచ్చిన ఒక శాతం రిజర్వేషన్ సరిపోదని దాని పెంచాలని చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, బిజెపి నేతలకు లకు చెబుతామని సూచించారు. కూటమి ప్రభుత్వ హయాంలో అన్ని మతాలకు సమన్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ వచ్చే నెల రెండో తేదీన అమరావతి పునః ప్రారంభ పనులకు ప్రధాని మోడీ హాజరవుతున్నారని రాష్ట్రంలో పెట్టుబడులు ప్రోత్సహించి విద్యార్థులకు విద్య, ఉద్యోగాలు అవకాశాలు పెరుగుతాయన్నారు. నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు మోసా అబ్రహం మాట్లాడుతూ పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేయడంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కృషి చాలా ఉందని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కామాడి దశరథ, మేకా లక్ష్మణమూర్తి, కే మోజేష్ కుమార్, ఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో మూగజీవాలకు సంరక్షణ -డాక్టర్ చప్పిడి



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 18 :**గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వంపై రుద్దేందుకు వైసిపి పెద్దలు ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. చేతకాని వైసీపీ పాలనలో 2022లో తిరుపతి పలమనేరు పలుచోట్ల 60 గోవులు చనిపోయిన నిర్ధాక్షిణ్యంగా దాచిపెట్టారు,నాసిరకం దాణా మందులు కొని కొన్నిచోట్ల గోవులు లేకుండా కూడా దాణా మందులు కొన్నట్టు లెక్కలు చూపి అనేక విధాలుగాఅవినీతికి అప్పటి ప్రభుత్వం పాల్పడిందని అన్నారు. చనిపోయిన గోవులను నిర్ధాక్షిణ్యంగా చెత్తబుట్టలో కూడా వేయడం జరిగింది తిరుమల పవిత్రతను నాశనం చేయడమే వైసీపీ లక్ష్యంగా వారు భావించారని అన్నారు. ప్రస్తుత మా కూటమి ప్రభుత్వం గోశాలలు సంరక్షించే విధంగా మంచి దాణా మంచి మందులు ఇవన్నీ ఇస్తూ సక్రమము అయిన రీతిలో గోశాల నిర్వహించే దిశగా ప్రయత్నం చేస్తుంది అయితే 2024లో వైసీపీ ప్రభుత్వం లో 179 ఆవులు చనిపోతే కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం 40 మాత్రమే చనిపోవడం జరిగింది. వైసిపి వాళ్ళు చేసిన తప్పులన్నీ కూడా కూటమీ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారు ఆ విధానాన్ని మానుకోవాలని డాక్టర్ చప్పిడి సూచించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రభుత్వం పనిచేసింది కావున వారు ఆ శిక్ష ఇప్పుడు అనుభవిస్తున్నారు అని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు. కానీ ఈ సమయంలో బహుమానను గోసాల కి ఆహ్వానించిన రాకుండా రోడ్డుపై బైఠాయించి రాద్ధాంతం చేయటం చాలా విడ్డూరంగా ఉందని ప్రకటనలో తెలియజేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 18:** బడుగు బలహీన వర్గాల వారిని కష్ట సమయాలలో ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శుక్రవారం బుట్టాయగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 మందికి గాను సుమారు 20 లక్షల రూపాయలు చెక్కులు బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని ఇప్పటివరకు సీఎం సహాయ నిధి వంద మందికి ఇవ్వడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు నియోజకవర్గ తరఫున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్బంగా ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సోదరులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన ముస్లిం సోదరులు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్ :18:**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం మత సామరస్యానికి ప్రతీకగా ముస్లింలు క్రైస్తవులకు బాసట గా నిలవడం అభినందనీయం అని చింతలపూడి సిఐ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా చింతలపూడి లో ఆర్ సి యం చర్చ్ ఫాదర్ మ్యాత్యు ఆధ్వర్యంలో మత విశ్వాసకులు ప్రార్థనలు చేస్తూ ముందుకి సాగారు. ఈ ర్యాలీలో ఫాదర్ మ్యాత్యు తదితరులు ప్రభు సిలువ ను మోస్తూ యేసు త్యాగాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ రహీమ్,ఎండీ జిలానీ,జమాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి,తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళుతున్న కమిషనర్ పావనికి చిరు సన్మానం



**చింతలపూడి,పెన్ పవర్, ఏప్రిల్:18:**ఏలూరు జిల్లా చింతలపూడి నగర కమిషనర్ బదిలీ పై అనంతపురం వెళుతున్న కమీషనర్ పావని కి తంటెపూడి ఫౌండేషన్ ఫర్ బహుజన్ వెల్ఫేర్ ఆధ్వర్యం లో చిరు సన్మానం చేశారు, చింతలపూడి లో పనిచేసిన కొద్ది కాలం నీతి, నిజాయితీ నిబద్ధత తో పనిచేశారని అన్నారు, ఈ కార్యక్రమం చింతలపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు చీదరాల మధు బాబు మరియు బీజేపీ, జనసేన నాయకులుపాల్గొన్నారు.

## ముదునూరిని కలిసిన గిరిజన నాయకులు



**ప్రతిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 18 :** మండలంలో పోదురుపాక గ్రామానికి చెందిన గిరిజన నాయకులు, మహిళలు ముదునూరి నివాసంలో ఏం ఏం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %మ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో గ్రామంలో సమస్యల పై చర్చించారు.

## వైసీపీ పాలన అరాచకం మా పాలన జనరంజకం

ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 18 :** గత ఐదేళ్లలో వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అరాచక పాలన సాగించగా తమ టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు జనరంజక పాలన అందిస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. అరాచక వైసీపీ హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన ప్రజల మధ్య చిచ్చురేపి కాలం గడపాలని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కుట్రలు చేస్తున్నారని వనమాడి మండిపడ్డారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వనమాడి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విమర్శలకు తావులేకుండా జనరంజకంగా పరిపాలన అందిస్తోందని అయినా వైసీపీ విమర్శలు చేస్తోందన్నారు. గోవుల మరణాలతో కాదని అభివృద్ధి పైన రాజకీయం చేయాలని వనమాడి వైసీపీ నాయకులకు హితవు పలికారు. భూమన కరుణాకర్ రెడ్డి గతంలో టీటీడీ చైర్మన్గా ఉన్నప్పుడు ఆవు నీటికి బదులు కల్తీ నెయ్యి, నాసిరకం బెల్లం, బియ్యం వంటి వస్తువులను అధిక ధరలకు కొనుగోలు చేయడమే కాక గోవులకు వేసే దాణాలో కూడా కల్తీ చేసి అక్రమాలు చేశారన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా పార్టీ పరంగా ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తోందని చెప్పారు. తిరుమలలో గోవుల సహజ మరణాలను భూతద్దంలో చూపిస్తూ వైసీపీ రాజకీయం చేస్తోందని, గత ప్రభుత్వంలో ఎన్నో అరాచక కార్యక్రమాలు నిర్వహిస్తే ఒక్కరూ మాట్లాడలేదన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించిన డాక్టర్ సుధాకర్ మాస్కు అడిగితే పిచ్చోడిని చేసి చనిపోయేలా చేశారని అలాగే డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన సంఘటనలు వైసీపీ ప్రభుత్వంలో ఉన్నాయన్నారు. టీటీడీ గోవులతో రాజకీయం చేయడమేని ప్రభుత్వ అభివృద్ధిపై ఛాలెంజ్ చేయాలంటూ వనమాడి వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.

ఈ సమావేశంలో నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఒమ్మి బాలాజీ పాల్గొన్నారు.

## నాగశ్వని పెరంటాల తల్లి నాలుగవ వార్షికోత్సవంలో భాగంగా ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు,పెన్ పవర్, ఏప్రిల్:18:**ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామం లోని శ్రీ నాగాశ్వని పేరంటాల తల్లి నాలుగవ వార్షికోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్సవాలను ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి స్థానిక కూటమి నాయకులు,ఉత్సవ నిర్వాహకులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆలయ సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు,భారీ గజ మాలతో పాటు అడుగు అడుగున మహిళలు పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ఆత్మీయ స్వాగతం పలికారు, అనంతరం శ్రీ నాగేశ్వని పేరంటాల తల్లి అమ్మవారికి నియోజకవర్గ ప్రజల సుఖశాంతులను కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే నిర్వహించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై ఎల్లప్పుడూ గాలాయగూడెం గ్రామస్తులు చూపిస్తున్న అభిమానం ఎన్నటికీ మరువలేనిది అని, స్థానిక కూటమి నాయకులు గ్రామస్తులకు అభినందనలు తెలిపారు, అదే విధంగా అమ్మవారి నాలుగవ వార్షికోత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు, నేటి నుంచి ప్రారంభమైన మూడు రోజుల పాటు జరిగే శ్రీ నాగాశ్వని పేరంటాల తల్లి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఉత్సవ నిర్వాహకులకు సూచించారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాత సత్యనారాయణ, కొనకళ్ల శివమణి గౌడ్, ఏనుగు రామకృష్ణ సహా పలువురు కూటమి నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతలపూడి నియోజకవర్గం ని అభివృద్ధి దిశగామార్చడమే నా లక్ష్యం ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:18:**ఏలూరు జిల్లా చింతలపూడి పెట్టుబడిలను తీసుకురావటమే ధ్యేయంగా, చింతలపూడి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించడానికి నడిపించడానికి యునైటెడ్ కింగ్డమ్ లీడ్స్ లో జరిగేటువంటి ఇంట్రెప్రెనేర్ వర్క్ షాప్ సుమ్మిట్ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ కి లండన్ ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికిన మన తెలుగు వారు మరియు కంపెనీ సీఈఓ లు ఉన్నారు.

## మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు





**తాళ్లపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 18:** విలువలతో కూడిన విద్యను గత 23 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు అందిస్తున్నట్లు మాంటిస్సోరీ స్కూల్ కరస్పాండెంట్ అనీష్ పేర్కొన్నారు. తాళ్లపూడిలో మాంటిస్సోరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో కరస్పాండెంట్ వి.వి.అనీష్, ఆశా దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఎల్.కె.జి, యూ.కె.జి చిన్నారులు ఆట, పాటలతో అలరించారు. నైతిక విలువలు తెలిపే పలు ప్రదర్శనలు, వివిధ రాష్ట్రాలలోని వుండే సాంప్రదాయ దుస్తులతో ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలకు అందరూ ఆకర్షితులయ్యారు. స్కూల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు, ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందచేశారు. మంచి విద్యార్థి కావాలంటే మంచి స్కూల్ మాత్రమే కాదని, సమాజానికి అపకారం చేస్తోన్న సెల్ ఫోన్ ను దూరంగా ఉంచి తల్లి తండ్రులు మంచి నడవడిక కూడా నేర్పాలి అని తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ పేర్కొన్నారు. ఆయన మాంటిస్సోరీ స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. సెల్ ఫోన్ కి ఆకర్షితులైతే పిల్లల నడవడిక మారిపోతుందని అన్నారు. కరస్పాండెంట్ అనీష్ తమ స్కూల్ ను ఆదరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. పిల్లలను, తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ బహుమతులు అందచేశారు.

## గ్రేస్ మందిర్ లో ఘనంగా గుడ్ ఫ్రైడే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఏప్రిల్ 18 :** ప్రపంచంలోని క్రైస్తవ మానవాళి కి అత్యంత పవిత్రంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే ను శుక్రవారం జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ బి. ఎజ్రాశాస్త్రి మరియు నిర్మల శాస్త్రి మాట్లాడుతూ ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అని, ఆయన సర్వ మానవాళి పాప విమోచన కొరకు ఈ రోజు శిలువపై ప్రాణం విడిచారని అన్నారు. యేసయ్య మరణ బలియాగంను మనం శుభశుక్రవారం గా పిలుచుకుంటామని తెలిపారు. సిలువలో యేసుక్రీస్తు పలికిన ఏడు మాటల యొక్క ప్రాముఖ్యతను తమ సంఘంలో విశ్వాసులే ఆ ఏడు మాటల వాక్యములను చదవడం, వివరించడం, ప్రార్థించడం జరిగిందని అన్నారు. విశ్వాసులంతా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మందిర్ సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు సంఘస్తులు గుడ్ ఫ్రైడే ను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 18:** గుడ్ ఫ్రైడే ను క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం మూడు గంటల వరకు చర్చిలో ఉండి ప్రార్థనలు జరిపారు. అంతే కాకుండా ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలు గురించి ప్రత్యేకంగా వివరించారు. కొన్ని క్రైస్తవ సంఘాలు సిలువను ఎత్తుకొని పట్నంలోని వివిధ ప్రధాన వీధులుగా ప్రదర్శన నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు లో ఉన్న క్రైస్ట్ సెంటినరీ లూథరన్ చర్చి లో మహా శుక్రవారం సిలువ ధ్యానం క్రైస్తవ విశ్వాసులు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు . యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ పాలపర్తి వర్తమానం అందించారు. క్రీస్తు గీతాలు ఆలపించారు. బైబిల్ లో యేసుక్రీస్తు పలికిన ఏడు మాటలు చదివి ప్రార్థనలు చేశారు. ఈ సిలువ ధ్యానం లో గురుమండల అధ్యక్షులు రెవరెండ్ డి యల్ ఫినేహాస్, అడిషనల్ పాస్టర్ వి. రత్నాకర్, పాలక వర్గ సభ్యులు, స్త్రీల సమాజం, యూత్, సండే స్కూల్ పిల్లలు, క్రైస్తవ.సోదరులు పాల్గొన్నారు. అదేవిధంగా

మదర్ వన్నినీ చర్చ్ విశ్వాసులు పట్టణంలో సిలువతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ తాడేపల్లిగూడెం బస్టాండ్ నుంచి పెద్ద తాడేపల్లి సమీపంలోని మథర్ వనీని చర్చ్ వరకు సాగింది. చర్చి వద్ద నిర్వాహకులు రెవరెండ్ ప్రొఫెసర్ జోసెఫ్ అర్జున్, రెవరెండ్ పాస్టర్ ప్రేమ్ కుమార్ క్రీస్తు సందేశాన్ని విశ్వాసులకు వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీక్ష చేపట్టిన విశ్వాసులు దీక్ష విరమణ చేశారు. అనంతరం విశ్వాసులకు ప్రేమ విందు అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు డి ఆదామ్ , కే పేతురు, డి రవికుమార్, ఎం జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 18:** శ్రీకృష్ణ దేవరాయ సేవ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ ఐలాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభించారు. దీనిని ప్రముఖ పారిశ్రామిక వేత్త నంద్యాల కృష్ణ మూర్తి ప్రారంభించారు. పాదచారుల, వాహనదారుల దప్పిక తీర్చడానికి ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామనారు. ఈ కార్యక్రమంలో బిజెపి నరసాపురం పార్లమెంట్ జిల్లా మీడియా కన్వీనర్ నరిశే సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలి.

-సమన్వయంతో పార్టీని ముందుకు తీసుకువెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్18:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని నియోజకవర్గంలో పార్టీని సమన్వయంతో అందరూ కలిసి పని చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు మండల నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా ధర్మవరం గ్రామానికి చెందిన కిలాడి బాబ్జి, ఎగ్జిక్యూటివ్ మెంబెరుగా సానా పోలరాజు లు శుక్రవారం వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నియమితులైన పార్టీ నాయకులను గిరిబాబును శాలువా, పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీలో బాధ్యతగా కష్టపడి పని చేస్తారనే నమ్మకంతో పార్టీలో పదవులు నియమించడం జరిగిందని పదవులు వేసిన ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జువ్వల చినబాబు, రాపా గుర్రాజు, యెంటి వీర్రాజు గదుల శివ, తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు







- ఇమ్మానియేలు ప్రార్ధనా మందిరం విశ్వాసులు సువార్త ప్రకటిస్తూ భారీ ర్యాలీ

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 18:** మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. గుడ్ ఫ్రైడే వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కిర్లంపూడి యస్.సి పేటలో ఉన్న ఇమ్మానియేలు ప్రార్థనా మందిరంలో సంఘ కాపరి మూరా.పీటర్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.క్రైస్తవ సోదరులు గత 40 రోజులుగా భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేస్తూ మానవులు అందరి కొరకు, అధికారుల కొరకు, భారతదేశ క్షేమము కొరకు ప్రార్థనలు చేసారన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు సువార్త దండయాత్ర చేసి కిర్లంపూడి, జగపతినగరం, చిల్లంగి గ్రామాల్లో క్రైస్తవ గీతాలు ఆలపిస్తూ గ్రామ పురవీధుల్లో ఆయన సువార్తను ప్రకటించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యహ్నం 3 గంటల వరకు ప్రార్ధనా మందిరములో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా రెవ.యం.పీటర్ మాట్లాడుతూ, మానవుల అందరి కొరకు ఏసుక్రీస్తు శిలువలో ప్రాణ త్యాగం చేసారని,ఆయన చిందించిన రక్తం ద్వారా పాపాలు కడగ బడతాయని, నశించినవారు రక్షింపబడతారని, శిలువలో పలికిన 7 మాటలు ద్వారా మానవుల అందరి పాపములు కడగ బడతాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సంఘం పెద్దలు మూరా చంటిబాబు, మూరా చార్లెస్, బర్రే వీరనాగు, యూత్ సబ్యులు సాదే నవీన్, బులిపే. అశోక్, మూరా. రాహుల్, బంగారు సింహాచలం, రాజాల జయప్రకాష్, రాజాల విజయ రాజు, రత్నరాజు గుద్దాటి సిద్ధూ, అధిక సంఖ్యలో బాలికలు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా - ఎమ్మెల్యే వెంకట్రాజు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 18.** నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. నియోజకవర్గ, మండల ముఖ్యమైన గోపాలపురంలో సుమారు కోటి 5 లక్షల రూపాయలు నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శుక్రవారం భూమి పూజ చేశారు. అలాగే పలు సమస్యాత్మక ప్రదేశాలను పరిశీలించారు. గోపాలపురం జాతీయ రహదారి నుండి పెద్దగూడెం వెళ్లే రహదారి లో ఉన్న వంతెన, మురుగునీటి కాలువ నిర్మాణం తో పాటు గ్రామంలో పంచాయతీకి వెళ్లే రహదారి, సాయిబాబా వారి ఆలయానికి వెళ్లి రహదారిల వద్ద కలవట్ల నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ముందు ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలపై దృష్టి పెట్టాలని నాయకులకు తెలిపారు. సమస్య ప్రాధాన్యతను బట్టి పనులు చేయవలసి ఉందన్నారు. దీనికి సంబంధించి పంచాయతీల అధికారులు ప్రణాళికల సిద్ధం చేసి త్వరితగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. జాతీయ రహదారి వద్ద గ్రామ నమూనా పటాన్ని ఎమ్మెల్యే పరిశీలించి ఎక్కడ సమస్యలు ఉన్నాయి అనేది గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వాటి గురించి అధికారులతో చర్చించారు. ఆ సమయంలో రజక పేటకు చెందిన కాలనీవాసులు ఎమ్మెల్యే మద్దిపాటిని కలిశారు. కొద్దిపాటి వర్షం కురిస్తే తమ కాలనీజలదిగ్బంధంలో ఉంటున్నదని అలాగే మురికి నీటి కాలువల నిర్మాణం లేక రోడ్లు అస్తవ్యస్తంగా ఉంటున్నాయని ఎమ్మెల్యేకి తెలిపారు. ఈ సమస్యలపై స్పందించిన ఆయన వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మహిళలకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల్ని నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గోపాలపురం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆంధ్ర రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడమే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. అధికారులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తానున్నానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, ఆర్డబ్ల్యూసి ఏఈ బంగారయ్య, టిడిపి నాయకులు జేష్ట శ్రీధర్, మద్దిపాటి రమేష్, భూ రెడ్డి వాసు, ఎంట్ర ప్రగడ మంగారావు, జొన్నలగడ్డ ప్రసాద్, గద్దె హరిబాబు, కూనపోము ప్రసాద్, దాసరి రవి, ఉండవల్లి దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పార్టీ సంస్థాగత ఎన్నికలు వచ్చే నెల 15 లోగా పూర్తి చేయాలి.

ఎమ్మెల్యే వేగుళ్ళ ఆధ్వర్యంలో టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 18 :** టిడిపి సంస్థాగత ఎన్నికలు వచ్చే నెల 15 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.మండపేట పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని నియోజకవర్గ, పార్లమెంట్ సంస్థాగత ఎన్నికలను మే 15వ తేదీ నాటికి పూర్తి చేయ్యాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందులో భాగంగానే 30 మంది ఓటర్లకు ఒకరు చొప్పున నియమిస్తున్న కుటుంబ సాధికార సారధులను ప్రతీ గ్రామం వార్డు లలో ఈనెల 20వ తేదీ లోపు నియమించాలన్నారు. 22వ తేదీ లోపు బూత్, గ్రామకమిటీలు, 30వ తేదీ లోపు క్లస్టర్, యూనిట్, మండల/పట్టణ కమిటీలు, అనుబంధ కమిటీలు, మే 7వ తేదీ లోపు నియోజకవర్గ అనుబంధ కమిటీలు, మే 15వ తేదీ లోపు పార్లమెంట్ కమిటీలు, అనుబంధ కమిటీలు పూర్తి చేయ్యాలన్నారు. ఎవరైనా పాత కమిటీలలో సరిగా పనిచేయని వారు ఉంటే వారిని తొలగించి కొత్తగా వేసే కమిటీలలో పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలన్నారు. దేవస్థాన కమిటీలు చాలా వరకు పూర్తి అయ్యాయన్నారు. కొన్ని గ్రామాలలో పూర్తికాలేదని పేర్కొన్నారు. ఆ కమిటీలను వెంటనే పూర్తి చేయ్యాలన్నారు. అనంతరం ఈ నెల 20 న నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సంధర్భంగా మండపేట పట్టణంలో స్థానిక సూర్య కన్వెన్షన్ లో బ్లడ్ బ్యాంక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండపేట నియోజకవర్గ నలుమూలల నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ బ్లడ్ బ్యాంక్ లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి చంద్రశేఖర్, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి రిమ్మలపూడి వేణుగోపాల దొర, అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వై.ఆర్.కె.పరమహంస, అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి పుత్సల శ్రీను, మండపేట మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు, నెక్కంటి రాంజి, మల్లిపూడి గణేష్, గ్రామ, వార్డు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, ఇన్ ఛార్జ్ లు, మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

# మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 18 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీతకు యునెస్కో గుర్తింపు ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం:సూర్యపీఠం ట్రస్ట్



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 18 :** భగవద్గీతకు యునెస్కో గుర్తింపు వచ్చిన శుభ సందర్భంగా సూర్యపీఠం ట్రస్ట్ సభ్యులు శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఆయా దేశాల వారసత్వ సంపదలపై అనేక కోణాలలో శాస్త్రీయ ప్రమాణాలతో లోతుగా పరిశోధన చేసి ప్రామాణిక ఆధారాలతో నిరూపితమైన ప్రపంచ దేశాల వారసత్వ సంపదలకు అంతర్జాతీయ గుర్తింపుని ఇచ్చేటువంటి యునెస్కో భారతదేశ అస్తిత్వానికి ప్రమాణమైన భగవద్గీతకు భారతీయ శాస్త్రీయ కళలకు మూల గ్రంథమైన భరతముని నాట్య శాస్త్ర గ్రంథమునకు అంతర్జాతీయ గుర్తింపునివ్వడం భారతీయులందరూ గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా సూర్యపీఠం స్థలదాత అక్షింతల రాజా ట్రస్టు సభ్యులు దోసపాటి సుబ్బారావు,పిల్లంగోరు పాపారావు నంగినీడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కంబాల శ్రీనివాసరావు




**గోకవరం , పెన్ పవర్,ఏప్రిల్18:** గోకవరం దేవి చౌక్ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. భక్తులు, గ్రామస్తులు , వాహనదారులకు కంబాల శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం కావడంతో గత ఏడాది లాగే ఈ ఏడాది కూడా గ్రామాలలోని పలుచోట్ల ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రామసేన సంస్థ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం బీజేపీ అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకట రెడ్డి, గుబ్బాలమ్మ గుడి ఆలయ చైర్మన్ ఆచంట రాజు, వైస్ చైర్మన్ సన్యాసిరావు దాసరి ధర్మ రాజు, బత్తుల నానాజీ, నాగ రమేష్, దేవి చౌక్ కమిటీ సభ్యులు, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.



● మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు.



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 18:** మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు తెలిపారు. మహిళల్లో ఆత్మ గౌరవం,ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని శుక్రవారం మండల కేంద్రమైన ఆలమూరు స్త్రీ శక్తి భవనం లోను, చొప్పల్ల రైతు బరోసా కేంద్రంలోను ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. మహిళలకు 45 రోజులు పాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు., కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలను మహిళల పేరు మీదనేఅందించడం జరుగుతున్నదన్నారు. నేడు పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇలా ప్రతి మహిళ వివిధ రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలన్నాలని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 18 :** సర్వ మానవాళి పాపవిమోచన కోసం ఏసుక్రీస్తు త్యాగం చేసిన రోజును స్మరించుకుంటూ క్రైస్తవులు గుడ్ ఫ్రైడేను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో గల చర్చిలన్నీ విశ్వాసులతో కిటకిటలాడాయి. క్రీస్తుకు శిలువ వేసిన తర్వాత చెప్పిన ఏడు సూక్తులను గుర్తుకు చేసుకుని ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రత్యేక గీతాలు ఆలపిస్తూ, బైబిల్ పఠిస్తూ ఆధ్యాత్మిక చింతనలో గడిపారు. పెద్దాపురం – జగ్గంపేట రహదారిలో గల తండ్రి కుమార పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ లో పాస్టర్ ఆర్. పరంజ్యోతి గుడ్ ఫ్రైడే సందేశం ఇచ్చారు. జనావళిని ఉద్ధరించేందుకు భూమిపై అవతరించి సర్వ మానవాళి కోసం రక్తం చిందించిన మానవతా మూర్తి ఏసుక్రీస్తు అని అన్నారు. మంచికి దూరంగా అత్యాశ, పాపపు పనులతో అసత్య మార్గంలో వెళ్తున్న ప్రజల పాప పరిహారార్థం వారిలో మానవత్వం, మంచితనం నింపేందుకు ఏసుక్రీస్తు సిలువ యాగం చేశారని బైబిల్ చెబుతోందన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, సహనం, అవధులు లేని త్యాగం..ఇది జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని అన్నారు. మనుషుల మధ్య ద్వేషం, కక్షలకు తావు ఇవ్వకూడదని, ప్రేమ, క్షమా గుణాలతో జీవించాలన్న ఏసుప్రభు దివ్య బోధనలను మననం చేసుకోవాలని పేర్కొన్నారు.

## రేపు మండపేట పురపాలక కౌన్సిల్ సమావేశం.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 18** :పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు.19 శనివారం ఉదయం గం. 11:30 లకు మండపేట పురపాలక సంఘ సమావేశ మందిరం లో కౌన్సిల్ సాధారణ సమావేశం, ఉదయం 11 గంటలకు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 18.** మండలంలోని క్రైస్తవ సోదరులు శుక్రవారం గుడ్డు ఫ్రైడే పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తుశిలువ వేసిన రోజు కావడంతో క్రైస్తవ మత బోధకులు, విశ్వాసులు ఆయా ప్రార్ధనాలయాలలో ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమాలు నిర్వహించారు. కొన్నిచోట్ల ఏసుప్రభు వారి మాదిరిగా శిలువ మోశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్ధనా కార్యక్రమంలో పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ఏసుక్రీస్తు పాపుల పాపాన్ని తన భుజాలపై వేసుకున్నారన్నారు. మనుషులు చేసిన పాపానికి తాను శిక్ష అనుభవించి శిలువ కు వేలాడదీయబడ్డాడు అన్నారు. ఎదుటివారి పాపాలను తనపై వేసుకుని శిక్షణ అనుభవించిన మహోన్నతమైన దేవుడు యేసు ప్రభువు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మత్తవిశ్వాసుల సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు పవిత్రమైన రోజు





**టి.నరసాపురం,పెన్ పవర్, ఏప్రియల్ 18 :** శాంతియుత సమాజం కోసం క్రీస్తు బోధనలు అనుసరణీయమని క్రైస్తవ మత ప్రబోధకులు ప్రబోధించారు. క్రైస్తవుల పర్వదినమైన గుడ్ ఫ్రైడేని మండలంలోశుక్రవారం అన్ని ప్రార్ధన మందిరాల్లో భక్తి శ్రద్ధలతో, ఉపవాసాలతోజరుపుకున్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు శిలువ వేయబడిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ మండలంలోని ప్రకాష్ నగర్, పుట్రేపు, రుద్రకోటరాజుగూడెం, గండి గూడెం, మర్రి గూడెం, టి. నరసాపురం, బొర్రంపాలెం, తెడ్లెం, టిడి పేట, మల్లు కుంట తదితర గ్రామాల్లో క్రైస్తవులు, ఆర్.సి.యం ఫాదర్స్, పాస్టర్లు శిలువమార్గాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు వలే శిలువ మోశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో పాస్టర్లు జి. జ్ఞాన్ రాజు, కె.నిరీక్షణరావు, సిహెచ్ హెూషేయలు మాట్లాడుతూ యేసుక్రీస్తు త్యాగం విలువైనదని ప్రపంచ శాంతియుత సమాజానికి దోహదపడుతుంది అన్నారు. ఆయన బోధనలు అనుసరణీయమని అన్నారు. ఆయన మనుషులందరి పట్ల చూపిన ప్రేమ, దయ, జాలి కలిగి ఉండాలని తోటి వారి పట్ల చూపాలన్నారు. దీనులను ప్రేమించి వారికి సహాయం చెయ్యాలని కోరారు. కొన్నిచోట్ల ప్రేమ విందుఏర్పాటు చేశారు. పలుచోట్ల ఆర్ సి ఎం చర్చికి సంబంధించిన దీక్షితులు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్ సి ఎం ఫాదర్స్,పాస్టర్లు కె. పాల్ చిన్నారావు, సిహెచ్ రమేష్, టి. ప్రసన్నకుమార్, అకుల, ప్రసన్నరాజు, జాన్ మీకా, తీతు పలువురు పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించాలి



**కాజులూరు,పెన్ పవర్, ఏప్రిల్ 18:** ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు ప్రభుత్వం సత్వరమే పరీస్కరించాలని కోరుతూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఉపాదిహామీపథకం ఫీల్డ్ అసిస్టెంట్ల ఆందోళలన చేపట్టారు.ప్లకార్డులు చేతపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సంఘ నాయకుడు కట్టా నాగరాజు,కట్టా లోవరాజ,సత్యనారాయణ,చిన్నారి అప్పారావు,లక్ష్మీ తదితరులు మీడియాతో మాట్లాడుతూ తమ డిమాండ్ల పరిష్కారం కోసం కొద్దిరోజులుగా ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.ఈ నేపథ్యంలో పెన్ డౌన్ నిర్వహించి, నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమసస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్ ల సమస్యల పై ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 28న నిరవదిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం సమ్మె నోటీసును ఎంపీడిఓ జె.రాంబాబుకు అందజేశారు.

## 16వ ఆర్థిక సంఘ సమావేశానికి మర్లావ సర్పంచ్ హాజరు



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 18 :** చిత్తూరు జిల్లా తిరుపతి నగరంలో ఈనెల 17న జరిగిన 16వ ఆర్థిక సంఘం రాష్ట్ర ప్రతినిధుల సమావేశానికి పెద్దాపురం మండలం మర్లావ గ్రామ సర్పంచ్ తోట రామకృష్ణ హాజరయ్యారు. పంచాయతీలకు 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు విషయంపై ప్రస్తావించిన్నట్లు ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీల్లో మరింత మెరుగైన పాలనకు, వసతుల కల్పనకు 16వ ఆర్థిక సంఘం నిధులు మరింతగా కేటాయించాలని కోరామన్నారు. గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తులకు కేంద్రం నుంచి నేరుగా నిధులు విడుదల అయ్యేలా సిఫార్సు చేయాలని, త్రాగునీరు, పారిశుధ్యం, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు చేయూత అందించాలని, స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన బాధ్యత కేంద్రం పైన ఉందని విజ్ఞప్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## వైసిపి పిఎసి సభ్యులుగా తోట నియామకం పట్ల హర్షం.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 18 :**మండపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను వైసిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా నియమించడం అభినందనీయమని షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా పేర్కొన్నారు. వైయస్సార్ సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా అనుభవజ్ఞులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉండే తోట త్రిమూర్తులను నియమించడంతో రాష్ట్ర షేక్ %డ% షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా శుక్రవారం కార్యాలయంలో తోటను కలిసి సాలువాతో సత్కరించి అభినందనలను తెలిపారు. ఈయనతో పాటు మండల వైసిపి కన్వీనర్ పిల్లా వీరబాబు, క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు చిక్కాల రాంబాబు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని కి ఇన్ని వేల ఎకరాలు ఎందుకు. కూటమి ప్రభుత్వ తీరుపై కామన ధ్వజం.




**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 18:** ఆంధ్రప్రదేశ్ రాజధాని పేరిట కూటమి ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఏపీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మెన్ కామన ప్రభాకరరావు విమర్శించారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని కోసం ఇప్పటికే రైతుల నుంచి దాదాపు 34 వేల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. అంతకు ముందే వాగులు,కొండలు, రోడ్డులు అన్నీ కలిపి దాదాపు 58 వేల ఎకరాల విస్తీర్ణం వుందన్నారు. దీనిలో తాత్కాలికంగా సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ, పరిపాలన వ్యవస్థలన్నిటినీ నిర్మించినారన్నారు. వీటికి కావలసిన భూమి కేవలం 2700 ఎకరాలు మాత్రమే అని పేర్కొన్నారు . ఇప్పుడు తిరిగి 44 వేల ఎకరాల భూమిని తీసుకొంటామని ప్రకటించారన్నారు. రాజధాని కోసం ఇప్పటికే 31 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారని ఎద్దేవా చేశారు . ఇంకా 69 వేల కోట్ల రూపాయలు అవసరం అంటున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఆలోచనల తో రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు కళ్ల సిద్ధాంతం పేరుతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజనకు దోహదపడ్డారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎగొట్టినా, కేంద్రం అన్యాయం చేస్తున్నా చంద్రబాబు నాయుడు సరియైన పోరాటం చేయడం లేదని తీవ్రంగా విమర్శలు చేశారు. ప్రజలకు ఉపయోగపడేవి వదిలివేసి అవుటర్ రింగ్ రోడ్డు, మెట్రో రైళ్లు అంటూ పెద్ద పెద్ద ధనవంతులకు,కార్పొరేట్లకు మేలు చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నిర్ణయాలవల్ల ప్రజలు, రైతులు, విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. 58 వేల ఎకరాల భూమి ఉంటే తిరిగి 44 వేల ఎకరాలు తీసుకోవడం దేనికని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఈ 44 వేల ఎకరాలు తీసుకొంటున్నారా అంటూ నిలదీశారు. పొలం ఉన్న రైతు అమ్ముకోలేడా అని ప్రశ్నించారు. రైతు తరుపున బాబు అమ్మతారా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఉన్నది రియల్ ఎస్టేట్ వాళ్లను బాగు చేయడం కోసం కాదన్నారు. ప్రజలకు మేలు చేయాలని డిమాండ్ చేశారు .సూపర్ సిక్స్ పథకాలు అటకేక్కాయని ధ్వజమెత్తారు.

# వేగేశ్వరపురం గోదావరి మేరీమాత దేవాలయంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 18:** మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిబిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో వేగేశ్వరపురంలోని గోదావరి మేరీమాత దేవాలయంలో గుడ్ ఫ్రైడే వేడుకలను పురస్కరించుకుని మేరీమాత దేవాలయం రెవ.ఫాథర్ టి.జాన్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సోదరులు గత 40 రోజులుగా భక్తి, శ్రద్ధలతో ఉపవాసాలు చేసి, దైవ ప్రార్థనలు చేశారు. రెవ.ఫా.టి.జాన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం క్రైస్తవ గీతాలు ఆలపిస్తూ తాళ్ళపూడి మెయిన్ రోడ్ నుండి వేగేశ్వరపురంలోని గోదావరి మేరీమాత దేవాలయం వరకు క్రైస్తవ సోదరులు శిలువను మోస్తూ సువార్తను వినిపించారు. ఏలూరు ఫీఠాధిపతులు మోస్ట్ రెవ.డాక్టర్ జయరావ్ పొలిమేర ఈ వేడుకల్లో పాల్గొని శిలువ మోసి, శాంతి సందేశం ఇచ్చారు. ప్రార్ధనా మందిరములో సాయంత్రం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించండి

**ఓఎన్జిసి ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో ఏఐఎస్ఎఫ్, విద్యార్థుల డిమాండ్**



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 18:** ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఓఎన్జిసి అధికారులు నిధులు కేటాయించాలని జూనియర్ కళాశాల విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఓఎన్జిసి కార్యకలాపాల వల్ల ఇక్కడి నేల స్వరూపంలో మార్పులు ఏర్పడి కళాశాల భవనాలు దెబ్బతిన్నాయని వారు అభిప్రాయపడ్డారు. జిల్లాలో పలుచోట్ల ఈ కళాశాలతో పాటు నిర్మించిన భవనాలు దృఢంగానే ఉన్నాయని, అయితే ఇక్కడి భవనాల గోడలు మాత్రం పగుళ్లు ఏర్పడి పూర్తిగా శిథిలావస్థకు చేరాయని ఇందుకు ఓఎన్జిసి కార్యకలాపాలు సైతం ఒక కారణం అని వారు గళమెత్తారు. చుట్టుపక్కల గ్రామాల నిరుపేద విద్యార్థులకు విద్యను అందిస్తున్న ఈ కళాశాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడి వనరులను తీసుకుని వెళ్లడంతో పాటు ఈ ప్రాంతంలో విద్య వైద్యం మౌలిక సదుపాయాల కల్పన చేయాల్సిన బాధ్యత ఓఎన్జిసికి ఉందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవికుమార్ అన్నారు. పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ నిశాంతి, రెవిన్యూ, ఓఎన్జిసి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి విభాగంతో పాటుగా కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం రానివ్వను: రాష్ట్ర మంత్రి నిమ్మల

- దమయపర్తి డ్రైన్ శరవేగంగా జరుగుతున్న పనులను పరిశీలించిన మంత్రి
- టిడిపి ప్రభుత్వంలో మంజూరైన నిధులు వైసీపీ ప్రభుత్వంలో రద్దయ్యాయి



**పెనుమంట్ర(పోడూరు), పెన్ పవర్ ఏప్రిల్ -18:** పాలకొల్లు నియోజవర్గ ప్రజలు అక్కున చేర్చుకుని ఆశీర్వదించి ఘన విజయానికి అండగా నిలిచిన ప్రజలకు ఏ కష్టం రానివ్వనని..పాలకొల్లు పట్టణంలో రూ 14 కోట్లతో చేపట్టిన దమయ్యపర్తి మురుగు డ్రైన్ పనులకు శరవేగంగా పూర్తి చేస్తానని,ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చి దిశగా పనులు పూర్తి కావడం ఆనందాన్ని ఇస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.శుక్రవారం మంత్రి రామానాయుడు పనులను పరిశీలించారు. సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకొల్లు పట్టణంలో 15 వార్డు, పరిసరాలు వర్షాకాలంలో ముంపుకు గురవుతున్నాయని, ఆయా ప్రాంతాల ప్రజలు అవస్థలను స్వయంగా చూశాను అన్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గత టిడిపి ప్రభుత్వంలో నిధులు తీసుకువచ్చి పనులు మొదలు పెట్టించానని , అడుగడుగునా వైసిపి నాయకులు అడ్డు తగిలారన్నారు. ఆ తర్వాత వైసిపి అధికారంలోకి వచ్చిన రూపాయి పని జరగకపోగా టిడిపి ప్రభుత్వంలో మంజూరైన నిధులు సైతం రద్దు అయ్యాయి అన్నారు.మళ్లీ ఇప్పుడు పనులు చేపట్టేలా నిధులు తీసుకువచ్చాను అని చెప్పారు. మూడు ప్రాంతాల్లో జరిగే పనులను ఎప్పటికప్పుడు కూటమి నాయకులతో కలిసి పర్యవేక్షిస్తూ వేగవంతంగా జరిగేలా దృష్టి సారిస్తానన్నారు.

# వైసిపి తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్రలు పన్నుతుంది

**- టీటీడీ బోర్డు మెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ**



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 18:** వైసిపి తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా కుట్రలు పన్నుతుందని టిటిడి బోర్డు మెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తూ సెక్యులరిజాన్ని ప్రోత్సహిస్తుందని దానికి నిదర్శనం కూటమి ప్రభుత్వం పాస్టర్ సోదరులందరినీ గౌరవిస్తూ నెలకి రూ.5వేలు గౌరవ వేతనం విడుదల చేయడం జరిగిందన్నారు. నిర్ణయం తీసుకున్న మూడు నెలల్లోనే ఈ కార్యక్రమాన్ని అమలులో పెట్టడం కుటమి ప్రభుత్వ విజయమని అన్నారు. ముఖ్యంగా టీటీడీ మాజీ చైర్మన్ వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల గోశాలపై చేస్తున్న అసత్య ప్రసారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసి హిందూ ధర్మాన్ని భ్రష్టు పట్టించడానికి అసత్య ఆరోపణ చేస్తున్నారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంకు మూడు గోశాలలు ఉన్నాయని ఒకటి తిరుమలలోనూ, రెండోది పలమనేరులోను మూడవది తమ్మయ్యపాలెంలోను ఉన్నాయన్నారు. 1956లో టిటిడి గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి నెలకు 12 గోవులు ఈ మూడు గోశాలలో చనిపోతున్నాయని నెలకు 15 గోవులు గోశాలలో పుట్టటం, దానం ఇవ్వడం ద్వారా వస్తున్నాయని గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి ఇదే జరుగుతుందని ఆయన తెలియజేశారు. వచ్చే బోర్డు మీటింగ్ లో అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, జాస్తి వసంత్, బోదిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, గండే కాశీ విశ్వనాథ్, సాంబతుల చంద్రశేఖర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగజ్జీవన్ రామ్ విగ్రహా నిర్మాణానికి భూమి పూజ



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 18.** మండలంలోని వాదాలకుంట గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాల సమీపంలో భారత మాజీ ప్రధాని బాబు జగజీవన్ రామ్ విగ్రహ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. స్థానికంగా ఉన్న ఠాగూర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ విగ్రహానికి నిర్మాణానికికాలనీ ప్రముఖులు భూమి పూజ చేశారు. భారతదేశ మొదటిదళిత ఉప ప్రధాని అయిన జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని అందరి సహకారంతో తమ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఆనందదాయకంగా ఉందని ఠాగూర్ యూత్ సభ్యులు తెలిపారు. విగ్రహ నిర్మాణానికి సహకరిస్తున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడమంచిలి విజయ్ కుమార్, చిడిపి శ్రీను, ఖండవల్లి సురేష్, కోడమంచిలి జకార్యా, మల్లిపూడి చిన్న ఏసయ్య, ప్రత్తిపాటి శ్రీను, వెంకటరమణ, బాబురావు, ఇమ్మానుయేల్, సూర్య చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# "వాసుపల్లి" పిలుపుతో ఐక్యత చాటిన వార్డు ప్రెసిడెంట్లు



- రూ. 40,000 లు ఆర్థిక సాయం అందజేత..
- పోతుస్వామి కుటుంబానికి అండగా నిలిచిన దక్షిణ వైసీపీ శ్రేణులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 18 :** మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన పిలుపుమేరకు దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులందరూ ఐక్యతతో నొల్లు పోతు స్వామి కుటుంబానికి రూ. 40,000 లు ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు ఆశీలమెట్ట కార్యాల యంలో శుక్రవారం వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా పోతుస్వామి భార్య, కుమా రుడు నొల్లు యల్లయమ్మ, నొల్లు చంటి కి నగ దును అందజేశారు. ఇటీవల అకాల మృతి చెందిన 37వ వార్డు వైసిపి సీనియర్ నాయకు డు నొల్లు పోతు స్వామి కుటుంబానికి సొంత నిధులతో వాసుపల్లి సాయం అందించారు. అలాగే దక్షిణ వైసీపీ శ్రేణులు కూడా ఐక్యతతో ముందుకు రావాలని ఇచ్చిన పిలుపుమేరకు మరొకసారి ఆర్థిక సాయం చేశారు. ముందుగా వాసుపల్లి కి దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి ఉంటే ఎంత కష్టమైనా ఎదుర్కోవచ్చును అన్నారు.

పార్టీ కష్టకాలంలో అంతా కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. తన మాటను మన్నించి సాయం అందించడానికి ముందుకు వచ్చిన వైసీపీ శ్రేణులు అందరికీ వాసుపల్లి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావాలన్నారు. మనతోపాటు పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన 37వ వార్డు వైసిపి అధ్యక్షుడు నోళ్ల పోతుస్వామి పోతు రాజు మృతి ఆ కుటుంబానికే కాదు పార్టీ కి కూడా తీరని లోటు అన్నారు. వైసీపీ బ్లడ్ నర నరాల్లో నింపుకున్న అటువంటి కార్యకర్తలకు నాయకులకు అండగా ఉండడం మన బాధ్యత అని అన్నారు. అనంతరం వైసిపి వార్డు నాయకులు మాట్లాడుతూ దక్షిణ ప్రజలకు, వైసిపి నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉండే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన పిలుపుకు తామంత సహకారం ఇచ్చామన్నారు. భవిష్యత్తులో కూడా వాసుపల్లి గణేష్ కుమార్ ని ఇప్పటికే ఆదరిస్తున్న ప్రజల ఆశీస్సులతో వైసీపీ నీ అధికారంలో తీసుకువ స్తామని ముక్తకంఠంతో వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ అధ్యక్షులు సర్వేశ్వరరెడ్డి,29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతలు మాణిక్యాలరావు, 31వ వార్డ్ మరియు సౌత్ ఆర్.టి.ఐ అధ్యక్షులు దొడ్డి బాపుఆనంద్, 32వ వార్డ్ అధ్యక్షులు రాజా రెడ్డి,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబతుల రమేష్,34వ వార్డ్ అధ్యక్షులు తోట పద్మావతి, 35వ అధ్యక్షులు ఆలుపన కనకరెడ్డి,37వ వార్డ్ ఆకుల ఏసు, 38వ వార్డ్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల భరత్, 39 వ వార్డ్ మరియు సౌత్ బూత్ కమిటి అధ్యక్షులు ముజీబ్ ఖాన్, 41 వ వార్డ్ అధ్యక్షు లు కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమ,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, ఎర్రినమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ సౌత్ కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, చంద్ర మౌళి, అజయ్, వాసుపల్లి రాజు, రామరాజు, చింతకా యల వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన అధ్యాపకుల ఎన్నిక - హనుమాన్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 18.** పశ్చిమగోదావరి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ల అధ్యాపకుల ఎన్నిక శుక్రవారం ప్రశాంతంగా జరిగింది అని ఎన్నికల అధికారి జి హనుమన్, పరిశీలకులు ఖాసీం లు తెలిపారు. తణుకు ఎస్సిఐఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి అన్నారు. జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎం.వి.ఆర్ దేవరాజ్ చరిత్ర అధ్యాపకులు, ఉపాధ్యక్షులుగా బి వాయునందన రావు పౌరశాస్త్రఅ ద్యాపకులు, కార్యదర్శులుగా పద్మావతి, అన్నవరం, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా మురళీకృష్ణ, మహిళా కార్యదర్శిగా మహమ్మద్ జబీన్, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యురాలుగా వి నాగమణి వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు హనుమాన్, ఖాసింలు తెలిపారు.

# నేషనల్ హైవేరహదారి విస్తరణ పనులలో పొంచి ఉన్న ప్రమాదాలు.






- వంతెనలు, ముఖ్య కూడళ్ల వద్ద నిర్మాణ పనుల కోసం తీసిన గుంతలతో ప్రమాదాలకు అవకాశం.
- హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని, తవ్విన రహదారిని త్వరగా పూర్తి చేయాలని కోరుతున్న వాహనదారులు, గ్రామస్తులు.

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 18 :-** జాతీయ రహదారి విస్తరణ నిర్మాణ పనుల కారణంగా తీసిన గుంతలు వాహన చోదకుల పాలిట గుది బండ లుగా తయారయ్యాయి. ఈ విస్తరణ పనుల కారణంగా ప్రమాదాల బారిన పడి ఎంతో మంది వాహన చోదకులు ప్రాణాలు కోల్పోయారు. చింతపల్లి, జీ కె వీధి, మండలాలలోనే గాక అటు జీ మాడుగుల, పాడేరు మండలాలలోనూ ఇదే పరిస్థితి. చింతపల్లి, జీ కె వీధి మండలాల విషయానికి వస్తె ఇప్పటికే చాలా వరకు నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నప్పటికి, వంతెనలు, ముఖ్య కూడళ్ళ వద్ద పనులు మాత్రం నెమ్మదిగా సాగుతున్నాయి. దీని వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మండల కేంద్రంలో హనుమాన్ కూడలి వద్ద రహదారిని తవ్విన గుత్తేదారు హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయక పోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వాహన చోదకులు, ప్రయాణీకులు, గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24 నుంచి 27 వరకు నాలుగు రోజులపాటు చింతపల్లి లో గ్రామదేవత ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ జాతరకు గ్రామస్తుల ఇళ్లకు బందువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, అదే క్రమంలో చింతపల్లి, జీ కె వీధి మండలాలకు చెందిన ముత్యాలమ్మ అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, ప్రమాదాలకు తావు లేకుండా చూడవలసిన బాధ్యత జాతీయ రహదారి విస్తరణ నిర్మాణ పనులు చేపడుతున్న గుత్తేదారునిపై ఉంది.

# సాంకేతిక విద్యతో ఉపాధి అవకాశాలు





**వంగర పెన్ పవర్ ఏప్రిల్ 18**

విద్యార్థులు సాంకేతిక విద్య కోర్సులు చదవడం వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని శ్రీ వేంకటేశ్వర పాలీటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బూపాల్ రావు అన్నారు. శుక్రవారం వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్ పాఠశాల యజమాన్యం %ం% వేంకటేశ్వర పాలిటెక్నికల్ కళాశాల ఎచ్చెర్ల వారు సంయుక్తంగా వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులు కు పాలిటెక్నిక్ కోర్సులు గురించి అవగాహణ కలిగించారు. సాంకేతిక విద్య కోర్సులు సీఈసీ . సిఎంఈ. ఈ.ఈ.ఈ.కోర్సులు మంచి డిమాండ్ ఉందని మూడు సంవత్సరాలపాటు ఈ కోర్సులు పాలిటెక్నికల్ కళాశాల లో చదవలసి ఉంటుందని ఈ కోర్సుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న.పాలిటెక్నిక్ ప్రవేశ పరిక్ష ద్వారా ఎంపిక అయిన విద్యార్థులు పూర్తిగా ఫిజు రియంబర్స్మెంట్ సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. అనంతర సుమారు 60 మంది విద్యార్థులు కు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కు సంబందించిన పుస్తకాలు స్టడీ మెటీరియల్స్. ఉచితంగా విద్యర్థులుకు పంపిణీ చేశారు. ఇందులో వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ బి ఈశ్వరరావు యాజమాన్య సభ్యులు మెరగల నేతాజీ ఉపాద్యాయులు కంప్యూటర్ శ్రీనువాసరావు వంగర రేగిడి మండలంలోని పలు గ్రామాలు కు చెందిన విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 18:** అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం గొర్లివానిపాలెం గ్రామంలో పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జీ ఆధ్వర్యంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ గారితో పాటు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు పాల్గొని వారి ఇరువురి చేతుల మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపి భరత్ గారు మరియు తాతయ్య బాబు గారు మాట్లాడుతూ నిబద్దత, క్రమశిక్షణతో కష్టపడి పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ అండ లేకుండా ఏ ఒక్కరికీ గుర్తింపు రాదన్నారు. బూత్, క్లస్టర్, యూనిట్, కుటుంబ సాధికార సారథులను కమిటీలను పూర్తి చేయాలని అన్నారు. పార్టీ కష్ట కాలంలో జెండా మోసిన ప్రతి కార్యకర్తకి తగిన గౌరవం గుర్తింపు లభిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలి. సమస్యలు ఏమైనా ఉంటే నియోజకవర్గ ఇన్చార్జి గారి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

## ఉత్తరాంధ్ర వెనుకబాటుకు వైసీపీనే కారణం




**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 18:** విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరులతో నిర్వహించిన సమావేశంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , విశాఖ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు %ం% పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి , విశాఖ పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ పోలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ , గండి బాబ్జి మరియు తాతయ్య బాబు మాట్లాడుతూ కనీసం రాజధాని కూడా లేని విభజిత ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబునాయుడు ఆహోరాత్రులు కష్టపడి వేసిన అభివృద్ధి పునాదులన్నింటినీ దుర్మార్గపు వైసిపి ప్రభుత్వం తన మూర?పు విధానాలతో పెకలించివేసింది. వైసిపి ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పడకేసింది. ఉత్తరాంధ్ర వెనుకబాటుకు వైసీపీ అవలంభించిన విధానాలే కారణం. వైసీపీ ఉత్తరాంధ్ర ద్రోహి, ఆ ప్రాంతం అభివృద్ధి అవ్వటం జగన్ ముఠాకి ఇష్టంలేదు. ఉత్తరాంధ్రకి పరిశ్రమ తీసుకురాకపోగా బెదిరింపులతో వచ్చిన పరిశ్రమలను కూడా పారిపోయేలా చేసిన దుర్మార్గులు వైసీపీ నేతలు. కూటమి ప్రభుత్వంలో ఉత్తరాంధ్రకి మళ్ళీ పూర్వపు వెలుగులు వస్తుంటే చూస్తూ తట్టుకోలేక మళ్ళీ కుట్రలు, అసత్య ఆరోపణలు, విష ప్రచారాలు చేస్తున్నారు అని మాట్లాడారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో చెప్పుకోదగ్గ కొత్త పరిశ్రమలు ఏవీ స్థాపించబడలేదు. ఉన్న పరిశ్రమలు కూడా మూతపడ్డాయి, మరికొన్ని రాష్ట్రంలో స్థాపనకు ముందే పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి అన్నారు.

## గుడ్ ఫ్రైడే వేడుకలు



**చింతపల్లిపెన్ పవర్ ఏప్రిల్ 18 :-** చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ కడశిల్ప గ్రామంలో ఉన్న బేర్ సభ, చర్చ్ మందిరంలో పాస్టర్, మర్రి ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్, ఏసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలకు సంబంధించి క్రైస్తవ సహోదరి, సహోదరులకు దైవ సందేశాన్ని వివరించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు విశ్వాసులు, అధిక సంఖ్యలో పాల్గొని గుడ్ ఫ్రైడే, అంటే క్రైస్తవులు అత్యంత పర్వదినంగా చేసుకునే పండగల్లో గుడ్ ఫ్రైడే ఒకటి అని వారన్నారు. ఈ పండుగ సందర్భంగా విశ్వాసులు ప్రార్ధన మందిరంలో ప్రభువును స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభువైన ఏసుక్రీస్తు కల్వరి సిలువలో తన రక్తం చిందించడం వల్ల సర్వమానవాలికి విమోచనం కలిగిందని కడశిల్ప మందిర ప్రసంగికుడు (పాస్టర్) మర్రి ఆనంద్. అన్నారు. అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ం

## శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ముహూర్తపు రాట





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 18 :-**చింతపల్లి మండల కేంద్రంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఈనెల 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు జాతర జరుగుతున్న సందర్భముగా ఆలయం వద్ద ముహూర్తపు రాట కోరాబు అనుష దేవి చేతుల మీదగా వేయడం జరిగింది అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి పసుపులేటి వినాయకరావు ఎంపీపీ కోరాబు అనూష దేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య వర్తక సంఘం అధ్యక్షులు బేతాళుడు కార్యదర్శి జోగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ రమణమూర్తి కోఆప్షన్ సభ్యులు షేక్ నాజరవల్లి,ఆలయ కమిటీ సభ్యులు భారీ ఎత్తులో పాల్గొన్నారు

## అవధులు లేని త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే.



**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 18. పెన్ పవర్.** క్రీస్తు యొక్క అవధులు లేని త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే.

సర్వ మానవల్లి పాపని యోజన కొరకై క్రయధారణంగా సిలువలో తన ప్రాణాన్ని భలిగా అర్పించిన ఏసుక్రీస్తు యొక్క మరణ దినాన్ని పురస్కరించుకొని జరుపుకునే ప్రత్యేక దినమే ఈ శుభశుక్రవారం. మండ గ్రామంలో శుక్రవారం నాడు అగాపే ఫుల్ గాస్పల్ చర్చ్ లో క్రైస్తవ సహోదరులు అంతా భక్తిశ్రద్ధల ప్రార్థనలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా. ఓఫీర్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ పార్వతిపురం మన్యం జిల్లా అధికార ప్రతినిధి. పాస్టర్ వి నిరీక్షణ కుమార్. హాజరయ్యారు అలాగే కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్.అడ్డాకుల చిన్నారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి నిరీక్షన్ కుమార్.మాట్లాడుతూ. శుభ శుక్రవారం యొక్క ప్రాధాన్యతను గొప్పదనాన్ని వివరిస్తూ.మానవాళి పట్ల ప్రేమ నిషాహాయుల పట్ల కరుణ. శత్రువుల పట్ల క్షమ.అవధులు లేని త్యాగం మనందరికీ ఇది ఆచరినీయం అని ఆయన బోధించారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకులు చిన్నారావు మాట్లాడుతూ క్రీస్తు యొక్క త్యాగదనానికి ఈ శుభ శుక్రవారం ప్రతీక అని స్లాఘీంచారు. ఈ కార్యక్రమానికి పాస్టర్. పాలక సురేష్ కుమారు. అలాగే సంఘ పెద్దలు.మహిమ కుమార్. ఇస్సాకు. కాలేవు. మరియు తదితరులు ఈ ప్రార్థనకి హాజరయ్యారు.

## నేడు వికలాంగుల సహాయక పరికరాలుశిబిరం

- సద్వినియోగం చేసుకోవాలని కోరిన
- ఎంపీపీ కోరాబు అనుషా దేవి
- ఎంపీడీవో శ్రీనివాసరావు



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 18 :**చింతపల్లి జి కె వీధి, కొయ్యూరు మండలాల పరిధిలోని అర్హులైన వికలాంగులకు అవసరమైన వివిధ సహాయక పరికరాలు గుర్తింపు కోసం అంచనా శిబిరం ఈరోజు 19 తేదీ ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండల ప్రజా పరిషత్ చింతపల్లి నందు నిర్వహించబడును. వికలాంగులకు ఉచితంగా అందించే సహాయ పరికరాలు గుర్తింపు అంచనా శిబిరము నిర్వహిస్తున్నట్లు చింతపల్లి ఎంపీపీ కోరాబుఅనూష దేవి ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు ఈ శిబిరంలో అర్హులైన వికలాంగులకు అవసరమైన సహాయక పరికరాలు చెవిటి వారికి చెవిటి మిషిన్లు, అవయవ లోపం ఉన్నవారికి కృత్రిమ అవయవాలు, వీల్ చైర్లు ( 80% పైబడి అంగవైకల్యం కలిగిన వారికి ఎలక్ట్రిక్ వీల్ చైర్లు) , మొదలగునవి సదరు వికలాంగులకు అందజేయబడును.

ఈ శిబిరానికి హాజరగు వికలాంగులు తమతోపాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, సదరం సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డ్ లను రిజిస్ట్రేషన్ కొరకు తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావలసినదిగా తెలియజేయడమైనది

## మాజీ మంత్రి పి.బాలరాజును మర్యాదపూర్వకంగా కలిసిన వంచుల యువకులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 18:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజును గూడెం కొత్త వీధి మండలం వంచుల గ్రామ పెద్దలు యువకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు పసుపులేటి బాలరాజు గ్రామస్తుల యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వంచుల గ్రామ యువత, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతి అయినా టీ కొట్టు



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 18:** చోడవరం మండలం లక్ష్మిపురం గ్రామం లో 40 యాళ్ల నుండి నివాసం ఉంటున్న మగశాల. అన్నపూర్ణ, కూతుర్లు రాజేశ్వరీ, గోవిందమ్మ ముగ్గురు కలిసి బాడవ కల్లాలు వద్ద టీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు, ఉపాధి హామీ పథకం పనిలో భాగంగా పనిలోకి వెళ్లే సమయం లో టీ కొట్టు మొత్తమ్ అగ్నికి ఆహుతి అయి కొంత నగదు, వంట సామాగ్రి, బట్టలు, వస్తువులు కాలిపోయాయి సుమారు 50000 వేలు ఆస్థి నష్టం జరిగింది అని టీ షాప్ మీది బ్రతికే వీరు రోడ్డున పడి నిరాశ్రయులు అవ్వటం బాధ కరం అని ప్రజలు వాపోతున్నారు

## భూలోకమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 18:**చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం గంటికొర్లం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భూలోకమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మరియు నాయకులు గ్రామ పెద్దలు.

# మల్టీ స్పెషాలిటీ సేవలు ఇంకెప్పటికో...?

- సుమారు నాలుగేళ్లు గడిచినా పూర్తికాని పనులు
- త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి
- మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలి
- జిల్లా ఆసుపత్రి ఆధునీకరణ పనులు అదనపు భవనం నిర్మాణాలు పూర్తి చేయాలి
- జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందాలిలి
- జిల్లా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి
- మల్టీస్పెషాల్టీ ఆసుపత్రి పండ్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, ఏప్రిల్ - 18,** పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు ఎప్పుడని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలు మారుతున్నా పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలు మల్టీ/ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు నోచుకోవటం లేదన్నారు. ఈ విషయంలో గతంలో వైసిపి, ఇప్పుడు కూటమి ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. గత నాలుగేళ్లుగా మల్టీస్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు నత్త నడక నడుస్తున్నాయన్నారు. తక్షణమే కాంట్రాక్టర్లకు పూర్తిస్థాయి బకాయి బిల్లులు చెల్లించి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యల చర్యలు తీసుకోవాలని కోరారు. పార్వతీపురంలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ నిర్మాణం జరిగేలా ప్రయత్నం చేయాలన్నారు. నాణ్యమైన పనులతో త్వరితగతిన పూర్తయ్యేలా పాలకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సైట్ ఎల్. దుర్గాప్రసాద్ తో మాట్లాడి ఆస్పత్రి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అత్యవసర సేవలు అందించే ఆసుపత్రి పనులు నాసిరకంగా లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం వారు భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనం నిర్మాణంతోపాటు ఆధునీకరణ పనులు పూర్తి చేయాలన్నారు. 150 పడకల సామర్థ్యానికి తగ్గట్టు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ఐసీయూ, ప్లంబర్, ఫార్మసిస్ట్, దోబి, ఎక్సరే, ఈసీజీ తదితర విభాగాలలో సరిపడా సిబ్బంది లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే వైద్యులు సమయపాలన పాటించేలా, రిఫరల్ కేసులు తగ్గేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి వీలైనంత త్వరగా మల్టీస్పెషలిటీ సేవలు పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహనరావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

# కీ బోర్డ్ ప్లేలో గిరిజన బాలుడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్




- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ తో పాటు ఇంజీనియస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 10సంవత్సరాల బాలుడు జాసన్ జోయెల్.
- హల్లెల్ మ్యూజిక్ డైరెక్టర్ ఆగస్టెన్ ప్రోత్సాహంతో ఈ విజయం.
- గడుతుల జోయెల్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించటంతో తల్లిదండ్రులు, జిల్లా వాసుల నుండి అభినందనలు వెల్లువ.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 18.** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, జోలపుట్టు పంచాయతీ, మొంజాపుట్టు గ్రామానికి చెందిన గడుతుల కామేశ్వరరావు, పుష్పకళ దంపతుల కుమారుడు గడుతుల జాసన్ జోయేల్ గిన్నిస్ గడ్డపై కీబోర్డ్ ప్లేలో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. దీంతో పాటు ఇంజీనియస్ వరల్డ్ రికార్డ్ సాధించి సత్తా చాటి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన పేరును లిఖించుకున్నాడు. గడుతుల జోయల్ తండ్రి ఉద్యోగ రీత్యా ఉపాధ్యాయునిగా అనకాపల్లి జిల్లా చోడవరంలో ఉంటున్నారు. వారి కుమారుడు గడుతుల జాసన్ జోయెల్ చోడవరంలోని చలపతి పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. జోయెల్ కు చిన్నప్పటి నుండి మ్యూజికల్ కీబోర్డ్ ప్లే చేయడం అంటే చాలా ఆసక్తి. ఈ విషయాని గుర్తించిన తల్లి దండ్రులు హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్, చైర్మన్ పాస్టర్ అగస్టిన్ దండింగిని సంప్రదించి శిక్షణ ఇప్పించారు. ఈ క్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా దాదాపు 18దేశాల నుండి సుమారుగా 1100 మంది ఆన్లైన్ లో కీ బోర్డ్ ప్లే చేసి గత ఏడాది డిసెంబర్ 1 వ తేదీన ఇన్స్టాగ్రాం ద్వారా గిన్నీస్ బుక్ ప్రతినిధులకు వీడియోస్ అప్లోడ్ చేశారు. దీనిని పరిశీలించిన గిన్నీస్ బుక్ ప్రతినిధులు ఉత్తమ ప్రతభ కనబరిచిన 1046మందికి గిన్నీస్ రికార్డు ప్రకటించారు. ప్రపంచంలో 18 దేశాల సంగీత విద్వాంసులు ఒకేసారి మ్యూజిక్ ప్లే చేసి గిన్నిస్ పేరు లిఖించుకున్నారు. 2024 డిసెంబర్ 1వ ఈవెంట్ జరగగా ఈనెల 14వ తేదీన హైదరాబాదులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల సమక్షంలో ఆగస్టెన్ చేతుల మీదుగా జోయల్ కు మెడల్ తో పాటు ప్రశంస పత్రం అందించారు. గిన్నీస్ రికార్డు సాధించిన జాసన్ జోయెల్ ను కుటుంబ సభ్యులతో పాటు మండల, జిల్లావాసుల నుండి ప్రశంసలు వెలువెత్తుతున్నాయి. తమ కుమారుడు కీ బోర్డ్ ప్లేలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించడం పై తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# టిడిపి కార్యకర్తలకు దిశా దశ నిర్దేశించిన

- బూత్ స్థాయి నుండి పార్టీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు కార్యకర్తలు కృషి చేయాలి
- విశాఖ ఎం.పీ భరత్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 18** :టిడిపి సంస్థ గత ఎన్నికలలో భాగంగా శుక్రవా రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు కార్యకర్తలు కృషి చేయాలని చె ప్పారు. ప్రతి వార్డులో కూడా ప్రజాస్వామ్య పద్ధ తిలో ఎన్నిక జరిగే విధంగా దోహదపడాలని చెప్పారు. మీ వార్డులలో సమావేశాలు నిర్వ హించి అందరి అభిప్రాయం మేరకు కమిటీని ఎన్నుకోవాలని సూచించారు. మీ వార్డు కమిటీ ఎన్నిక ఏకాభిప్రాయంతో సాధ్యం కాకపోతే జిల్లా అధ్యక్షులు బాబ్జి దృష్టికి తీసుకురావాలని అ న్నారు. శాసనమండలి మాజీ సభ్యులు దువ్వా రపు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ హమ్మద్ నజీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల మరశెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం నాయకులు భరత్ కార్పొరేటర్ హనోక్, మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమ కార్య క్రమాలు కూటమితో సాధ్యం



- 33 వార్డ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- కోటి 33 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- స్థానిక కార్పొరేటర్ , ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి వార్డ్ అబివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 18 :**33 వార్డులో 1కోటి 33లక్షల అంచనా వ్యయం తో కూడిన అభివృద్ధి కార్యక్రమాల ఓపెన్ జిమ్, సీసీ రోడ్లు,సీసీ కాలువలు కల్వర్టుశంకు స్థాపన కోరకు దక్షిణ నియో జకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్,జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ వసంతలక్ష్మి,జికె చేతుల మీదగా ప్రారం భించడం జరిగింది కూట మి ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం అభివృ ద్ధికి ప్రధాన్యత ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు,

ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షులు ఆకుల రాజు,జీవీఎంసీ ఇంజినీర్ డిఇ వేంకటే శ్వర రావు,ఇఇ నర్సింగ్, టు టౌన్ ఎస్ఐ సింహా చలం,వార్డ్ నాయకులు,వీర మహిళలు, బూత్ ప్రెసిడెంట్లు స్థానికులు ఆర్పిలు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం- అల్లూరి జిల్లా కలెక్టర్ రాక



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 18 :-** ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగాజిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చింతపల్లి మండలానికి ముఖ్య అతిథిగా విచ్చేయు చున్నారు చింతపల్లి ఎంపీడీవో శ్రీనివాసరావు గారు తెలిపారు నేపథ్యంలో చింతపల్లి హెడ్ క్వార్టర్ నందు రేపు అనగా తేదీ 19.04.2025 దిన ఉదయం 10 గంటలకు ర్యాలీ , ప్రతిజ్ఞ, మానవహారం మరియు ఎలక్ట్రిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం జరుపబడును . అలాగే మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది అందరూ రేపు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం తమ పరిధిలోని ప్రతి పంచాయతీలో ఉదయం 10 గంటలకు విధిగా జరుపవలెను. కార్యాలయాలన్నింటిని శుభ్రపరచవలెను మరియు ఈనెల నేపథ్యం ఎలక్ట్రిక్ వ్యర్థాలు సేకరణ స్టాల్స్ ఏర్పాటు చేసి జరుపవలెను. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఎలక్ట్రిక్ వ్యర్థాల నేపథ్యం పై గ్రామ సభ జరిపి ర్యాలీలు ప్రతిజ్ఞ మరియు మానవహారాలు వంటి కార్యక్రమాలు జరుపవలెను. ఈ కార్యక్రమాలన్నీ సస 1.5 యాప్ లో అప్డేట్ చేయవలెను . అలాగే ఫోటోలు మరియు వీడియోలు గ్రూపులో పోస్ట్ చేయవలెను

# గిరిజనుల అభ్యున్నతికి కమిషన్ కృషి..

- రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు



**కురుపాం (విజయనగరం ), పెన్ పవర్, ఏప్రిల్ 18:**గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఎస్టీ కమిషన్ కృషి చేస్తోందని రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు తెలిపారు.షెడ్యూల్ ప్రాంతాల్లో భూములపై గిరిజనులకే హక్కులు దక్కేలా చర్యలు తీసుకోవాలని ట్రైబల్ డెవలప్మెంట్ మిషన్ సంస్థ ప్రతినిధులు ,అజయ్ కుమార్, తిరుమల రావు,గోపాల రావు,చందర్ రావు రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు కు వినతిపత్రం అందజేసారు. విజయనగరం లోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వారు కమిషన్ చైర్మన్ కలిసారు.గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం చేసిన చట్టాలు అమలయ్యేలా చూడాలని వారు వినతిపత్రం లో కోరారు. సీతంపేట ఐటిడిఎ పరిధిలో గిరిజన భూ సమస్యలను చైర్మన్ దృష్టి కి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విస్తృత పర్యటనలు చేస్తూ వారి సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కమిషన్ కృషి చేస్తోందని తెలిపారు.గిరిజన ప్రాంతవాసుల సమస్యలు కమిషన్ దృష్టిలో వున్నాయని, సంబంధిత చట్టాలు అమలు చేసేలా ప్రభుత్వాన్ని కమిషన్ కోరుతుందని తెలిపారు.

# దోమల వ్యాప్తి నిర్మూలనలో డ్రైడే అనువైన,సులభమైన,ఉత్తమమైన పద్ధతి ..

- డాక్టర్ జగన్మోహన్



**కురుపాం, /పార్వతీపురం, పెన్ పవర్ ,ఏప్రిల్18:** దోమల వ్యాప్తి నిర్మూలించడానికి డ్రైడే అందరికీ అనువైన,సులభమైన,ఉత్తమమైన పద్ధతి అని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. వెంకంపేట గ్రామంలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం పర్యవేక్షణ చేశారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటానికి ఆస్కారం ఉన్న ప్రదేశాలు,పాడైన,నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ డబ్బాలు,కుండీలు,టైర్లు,వాడని రుబ్బురోళ్ళు,ప్లాస్టిక్ కప్పులు లలో నీటి నిల్వలు గుర్తించి పారబోయించారు.దోమల లార్వా పెరగడానికి అనువుగా ఉన్న ప్రదేశాలను గ్రామంలో గుర్తించి వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ లో వైద్య సిబ్బంది మొబైల్ ఫోన్ ద్వారా అప్లోడ్ చేయడం జరిగింది. పంచాయతీ సిబ్బందితో కలిసి తదుపరి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామంలో జ్వరాలు ఏమైనా గుర్తించడం జరిగిందా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ రానున్న కాలంలో జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే దోమల వ్యాప్తిని అరికట్టాలని ఇందుకు అనేక పద్ధతులు ఉన్నాయని,అయితే డ్రైడే నిర్వహణ ఆచరించడానికి ప్రతీ ఒక్కరికీ అనువైన,సులభమైన మార్గం అని,అంతేకాక చిన్నచిన్న లార్వా ప్రదేశాలను కూడా గుర్తించి,నిర్మూలనకు ఉత్తమైన మార్గమని తెలిపారు.అనంతరం గ్రామంలో ఎన్సీడి సర్వే తీరుపై ఆరా తీసి ఆన్లైన్ నమోదు పరిశీలించారు.మంచానికి పరిమితమైన దీర్ఘకాలిక రోగి గృహ సందర్శన చేసి ఆరోగ్య స్థితి పరిశీలించి తగు సూచనలు చేశారు.దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేస్తూ మందులు వాడుతున్న తీరును గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, వైస్ ఎంపిపి ఎస్. జగన్నాథం, సూపర్వైజర్ జయగౌడ్,ఏఎన్ఎం జిఎం రత్నం,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధినాయకుల్లారా చింతపల్లి ప్రాంతాన్ని పర్యటించండి

- చింతపల్లి,జీకే వీధి,కొయ్యూరు లను విస్మరించడం బాధాకరం
- బీసీవై పార్టీ జిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్



**గూడెం కొత్తవీధి/ చింతపల్లి పెన్ పవర్, ఏప్రిల్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో చింతపల్లి కొయ్యూరు గూడెం కొత్త వీధి మండలాలు స్వాతంత్ర సమరయోధులు నడిచిన గడ్డ అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంత్రి పదవులు చేపట్టిన ప్రాంతమని, ఒకప్పుడు అసెంబ్లీ నియోజకవర్గంగా ఉన్న ప్రాంతమని, అటువంటి ప్రాంతం నేడు ప్రభుత్వ అధినాయకుల నిర్లక్ష్యం కారణంగా, ప్రధాన పార్టీలు చింతపల్లి ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం వలన అభివృద్ధిలో వెనుకబడి ఉందని, నేటికీ చీకటిలో మగ్గిపోతుందని బీసీవై పార్టీ జిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్ తన ఆవేదనను వ్యక్తపరిచారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధిక ఓటు బ్యాంకు కలిగిన చింతపల్లి ప్రాంతాన్ని ప్రధాన పార్టీలు, పాలక పక్షాలు కేవలం ఓటు బ్యాంకుకు మాత్రమే వినియోగించుకుని అభివృద్ధిని మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. జీకే వీధి,చింతపల్లి,కొయ్యూరు మండలాలలో ఇప్పటికీ సరైన రహదారి సౌకర్యాలు లేవని, అభివృద్ధి అంతంత మాత్రమేనని, విద్య వైద్యం ఆరోగ్యం ప్రజలకు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. పాలక పక్షాలు జీకే వీధి,చింతపల్లి,కొయ్యూరు మండలాలలో పర్యటించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.యువతగా మేము అండగా ఉంటామని, యువకులకు నాయకత్వం ఇస్తే ప్రాంత అభివృద్ధికి చురుకైన పాత్ర పోషిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాంగి చంటిబాబు,వంతల రాజన్, పాంగి కృప,కొర్ర ప్రేమ్, వంతల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ వి నగర్ లో నేల కూలిన భారీ వృక్షం

● త్రుటిలో తప్పిన ప్రమాదం






**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 18:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్ వి నగర్ లో భారీ వృక్షం నేల కూలింది.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.శుక్రవారం భారీగా గాలులు వీస్తూ హోరున వర్షం పడింది. గాలి తాకిడికి రోడ్డు పక్కన గల భారీ వృక్షం నేల కూలింది. అయితే అదృష్టవశాత్తు చెట్టు గృహాల వైపు పడకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే బుచ్చిరాజు అనే అతను తాత్కాలికంగా నిర్మించిన షెడ్ డామేజ్ అయినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ నాగమణి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు స్థానిక వార్డు సభ్యులు నాయకులు అరికట్ల ఆంజనేయులు(అంజి) గ్రామస్తులు యువకులతో కలిసి రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్టును తొలగించి రోడ్డును క్లియర్ చేశారు.

# నగరంలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు








**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్ 18:** పాపం అనేది మనిషిని పాతాళానికి నెట్టివేస్తుంది కాబట్టి ఆ పాప శిక్షను మన మీద నుంచి దేవుడే (ఏసుక్రీస్తు) తల మీదనే మోపుకొని మన స్థానాన్ని ఆయన తీసుకొని ఆయన యొక్క పరిశుద్ధతను నిత్యజీవాన్ని,పాపక్షమాపణను సిలువలో రక్తం కార్చుట ద్వారా మనందరికీ అనుగ్రహించాడు.ఏసుక్రీస్తు సర్వమానవాళి పాప క్షమాపణ నిమిత్తం తనకు తాను రిక్తునిగా చేసుకుని సిలువ మ్రానుపై మరణమునొందిన రోజు శుభశుక్రవారం రోజున ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు సిలువ ధ్యానం తో దేవుని ఆరాధిస్తూ సిలువలో ఆయన పలికిన ఏడు మాటలు ధ్యానిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. నగరంలో ఎంపీపీ కాలనీలో గల ట్రినిటీ లూథరన్ చర్చ్ మరియు లైఫ్ చేంజింగ్ రివైవల్ సెంటర్ విశాఖపట్నం పోర్టు స్టేడియంలో నిర్వహించిన ప్రార్థనలలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ఆ దేవదేవుని ఆరాధించారు.గత 40 రోజులుగా ఉపవాస ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు శుభ శుక్రవారం రోజున క్రీస్తు సిలువ ధ్యానం ప్రార్థనలతో ఉపవాస ప్రార్థనలు ముగిసాయి. నగరంలో గల ట్రినిటీలు లూథరన్చర్చ్ రెవరెండ్ అంతోని పారిస్ పాస్టర్. రెవరెండ్ కుమార్.రెవరెండ్ ఎం జి ఎస్ ఫిలిప్స్ అడిషనల్ పాస్టర్. మరియు లైఫ్ చేంజింగ్ రివైవల్ సెంటర్ పాస్టర్ స్టీఫెన్ పాల్ మరియు సిస్టర్ సైనా పాల్.సిలువ ధ్యానము మరియు దైవ సందేశాన్ని హైదరాబాద్ నుండి లైవ్ టెలికాస్ట్ ద్వారా పోర్ట్ ఇండోర్ స్టేడియం ఏర్పాటుచేసిన బిగ్ స్క్రీన్ ద్వారా వాక్య పరిచర్య సిలువ ధ్యానము ప్రార్థనలు నిర్వహించారు.వేల సంఖ్యలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం





- కెజీహెచ్ లో వైద్యులు,అధికారులతో సమావేశం
- ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి
- పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- ఘన చరిత్ర కలిగిన కేజీహెచ్ లో ఎలక్ట్రికల్ మరియు ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలి.
- సాంఘిక సంక్షేమ శాఖ మరియు విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా బాల వీరాంజనే య స్వామి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 18** :పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తగ్గట్టుగా వైద్యా ధికారులు పనిచేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు మరియు విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ దువారపు రామా రావు, లతో కలసి కేజీహెచ్ ను ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ముందుగా ఓపి, హెల్ప్ డెస్క్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. అనంతరం క్యాజువాలి టీ, మందుల పంపిణీ విధానము, రోగులకు మందులు ఇచ్చే స్థలం, మత్తు పదార్థాల విమో చన కేంద్రం మానసిక వైద్య విభాగం, ఎండోక్రై నాలజీ, గైనకాలజీ విభాగం, భావనగర్ వార్డు, రాజేంద్రప్రసాద్ వార్డు, పిల్లల వార్డులను మంత్రి తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవల ను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధం గా ఆసుపత్రి ఆవరణలో శానిటేషన్, సెక్యూరిటీ, రోగులతో పాటు సహాయంగా వచ్చే వారికి అం దుతున్న అవసరాలను గురించి అడిగి తెలుసు కున్నారు.విశాఖ కెజీహెచ్ లో వైద్యులు, అధికా రులతో ఇన్ ఛార్జ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి సమావేశం.కె జి హెచ్ లో అన్ని విభాగాలు పరిశీలించి రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, ఇతర సౌక ర్యాలు గురించి అడిగి తెలుసుకున్న అనంతరం వైద్యులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ప్రతి వార్డులో ఎలక్ట్రికల్ మరియు ఫైర్ సేఫ్టీ చాలా ముఖ్యమన్నారు. ఎమర్జెన్సీ మం దులు మరియు ఇంజక్షన్స్ ఎల్లవేళలా రోగులకు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బంది ని ఆదేశించారు. ప్రతి వార్డులో డ్యూటీ డాక్టర్ల పేరుతోపాటు డ్యూటీ రోస్టర్ ఉంచాలన్నారు. వార్డులలో శానిటేషన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శానిటేషన్ మరియు సెక్యూరిటీ మరింత సమర్థ వంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డు లలో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుం డా గాలి వెలుతురు సక్రమంగా ఉండేలా చూడా లని మంత్రి తెలిపారు. ఓపి దగ్గర మహిళలకు ఫీడింగ్ రూమ్, చిల్డ్రన్స్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కేజీహెచ్ సూపరిండెండెంట్ ను ఆదేశించారు.ఆసుపత్రిలో బర్త్ సర్టిఫికెట్ మం జూరు తో పాటు శిశు ఆధార్ నమోదు వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. విశాఖ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి వైద్యం కోసం నిరుపేదలు, ఆర్థిక స్తోమత లేని వారు వస్తారని, అటువంటి వారి నుంచి ఎవ రైనా సిబ్బంది నగదు ఆశించినట్లయితే అటు వంటి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల న్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యమని,ఆ లక్ష్యానికి అను గుణంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ఆప్యాయంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరిం చాలని ఇన్చార్జి మంత్రి తెలిపారు.ఆస్పత్రిలో శిశు మార్పిడిలు జరగకూడదని, అటువంటి సంఘటనలు జరిగితే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రి అంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయా లని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన అదనపు భవనాలు నిర్మిస్తామని, అదేవిధంగా సిబ్బందిని నియమిస్తామన్నారు.జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ గతం లో ఆసుపత్రి సిబ్బంది, వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని, ఆ సమా వేశంలో వైద్యాధికారులు తెలియజేసిన అవస రాలను గుర్తించి వాటిని తీరుస్తున్నామని మంత్రికి వివరించారు. అదేవిధంగా ఓపి టోకెన్ సిస్టం మరియు రోగులకు సంబంధించిన టెస్ట్ రిపోర్టులు ఓపి డాక్టర్ దగ్గరకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని, వార్డులలో గాలి వెలుతురు ఉండే విధంగా చర్యలు చేపడతామ ని మంత్రికి వివరించారు. ఆసుపత్రి యూనిట్ హెచ్ఓడీలు తమ యూనిట్ ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లా డుతూ కేజీహెచ్ లో వైద్యం కొరకు చుట్టుప క్కల జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తున్నారని, అంతటి ప్రాముఖ్యత కలిగిన కేజీహెచ్ లో శానిటేషన్ నిర్వహణ పట్ల యూనిట్ హెచ్ఓడీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లన్నారు. ఎటువంటి రోగం కైనా కేజీహెచ్ లో వైద్యం దొరుకుతుందనే ఆశతో రోగులలో వస్తార ని, రోగులు రెండు చేతులు జోడించి సంతోషం తో నమస్కరించే విధంగా వైద్యులు వైద్యం చే యాలని కోరారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరం జీవి, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, కెజీహె చ్ సూపరిండెండెంట్ కె.శివానంద, ఏఎంసీ ప్రి న్సిపాల్ సంధ్యాదేవి,మాజీ ఎమ్మెల్సీ దువార పు రామారావు, కేజీహెచ్ అన్ని విభాగాల హెచ్ ఓడీ లు,అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాల ప్రహరి నిధులు మంజూరుకు కృషి చేసిన జగత్ రాయ్ కు ఘన సన్మానం.







పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 18:-:-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పాడేరు ఐటిడిఏ అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేస్తూ నిధులు మంజూరు చేయించి నిర్మాణానికి కృషి చేస్తున్న చింతపల్లి గ్రంథాలయ అధ్యాపకుడు తాంగుల జగత్ రాయ్ కు ప్రత్యేక కృతజ్ఞతలని పాడేరు సబ్ కలెక్టర్, ఇన్చార్జి ప్రాజెక్ట్ అధికారి సౌర్యమన్ పటేల్ అన్నారు. డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయభారతి తో కలిసి జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల మైదానంలో మందుబాబులు మద్యం సేవించి మద్యం సీసాలు కళాశాల మైదానంలో విడిచి పెట్టడమే కాకుండా మద్యం సీసాలను పగలగొట్టి విచ్చలవిడిగా పడేయడం వలన విద్యార్థిని విద్యార్థులకు గుచ్చుకుంటున్నాయని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా కళాశాల మైదానం సమీపంలోనే పొడి చెత్త, తడి చెత్త డంపింగ్ యార్డ్ ఉండటం వలన ఆ చెత్త వలన విద్యార్థుల ఆరోగ్యాలకు హానికారంగా ఉంటుందని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడం అభినందనలు అన్నారు. ప్రహరి నిర్మాణం చేపడితే డిగ్రీ కళాశాల మైదానంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవకాశం ఉండదన్నారు. దీంతో విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా ఉంటుందని ఆయన అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా కోటి 50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, త్వరలోనే డిగ్రీ కళాశాలమైదానంచుట్టుపక్కల ప్రహరీనిర్మించడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మినిమల శ్రీనివాస్ పాత్రుడు, కళాశాల అధ్యాపకులు రమణ, లీలా పావని, కెజియ, సంతోషి, రవీంద్ర నాయక్, జగదీష్ బాబు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మే 14 నుండి శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షికో త్సవ వేడుకలు.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 18** :జ్ఞానాపురంలోని శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షి కోత్సవ వేడుకలను మే 14 నుండి 18వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.వి.ఎస్. సురేష్ బాబా తెలియజేశారు గతంలో మే నెల మూడో శని ఆదివారాల్లో రెండురోజుల పాటు ఉత్సవా లు నిర్వహించేవారమని ఈ ఏడాది నుండి భక్తుల సౌకర్యార్థం ఐదు రోజులపాటు వేడుకలు జరపదలిచామని తెలిపారు. మే 14న రాటోత్స వం, చాటింపు, 15,16తేదీల్లో సాంస్కృతికోత్స వాలు, 17తొలేళ్లు 18న వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయని పేర్కొన్నారు జాతరో త్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని ఆలయాన్ని అధునతన విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంక రిస్తామని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా ఉత్సవా లకు సంబంధించి కావలసిన సామాను కోసం టెండర్లు పిలిచామని చెప్పారు. సేవగరిడి, భక్తి గీతాలాపన, రేలరేలా జానపథం, ఇతరము లకు శనివారం, మహా అన్నదానం, వంట సామాను సప్లయర్స్ కోసం 24వ తేదీ, ప్రేములతో బ్యాన ర్లకు మే 1వ తేదీ ఉదయం ఉదయం 9నుండి 11 గంటల్లోగా షీల్డ్ టెండర్లు ప్రథమ ధరావత్తు తో సమర్పించాలని చెప్పారు.ఉత్సవాలు విజ యవంతం కోసం అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ డీవీఎస్ సురేష్ బాబా తెలిపారు.

- కోటి 50 లక్షలతో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులు.
- టిడిపి మండల అధ్యక్షుడు కిల్లో బలరం.

# వర్కుగుమిలో శరవేగంగా రహదారి పనులు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 18.**మండలంలో గల కించాయియిపుట్టు గ్రామ పంచాయతీ, వర్కుగుమ్మి గ్రామంలో జరుగుతున్న రహదారి పనులను ముంచంగిపుట్టు టిడిపి మండల అధ్యక్షుడు కిల్లో బలరాం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజులకే పీఆర్ రోడ్డు నుంచి వర్కుగూమ్మి గ్రామము వరకు ఒక కోటి 50 లక్షల రూపాయలతో శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు సాగుతుందన్నారు. సదరు గుత్తేదారుడితో మాట్లాడి రానున్న నెల రోజుల్లోనే వర్షాలు పడే అవకాశం ఉన్నందున గిరిజన గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందుగానే రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరమన్నారు. రహదారి పనులు పూర్తయితే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు వంతాల రవితో పాటు భాస్కరరావు, సుబ్బారావు, రామారావు, చిరంజీవి, ఆనందరావు, బొంజుబాబు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్... అందరూ డూమ్మాలే




**విజయవాడ, ఏప్రిల్ 18, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కాం నిందితులు సిఐడీని అసుల లెక్క చేయడం లేదు. స్కాంలో కీలక నిందితులుగా చెబుతున్న ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పటి వరకూ పోలీసుల ఎదుట విచారణకు హాజరు కాలేదు. చాలా మమందిని విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేస్తున్నారు. కానీ పోలీసుల నోటీసుల్ని అందుకని వాటిని గౌరవించిన వారు ఒక్కరూ లేరు. తమకు ముందుగా నిర్ణయించిన పనులు ఉన్నాయని తాము .. మీరు చెప్పిన తేదీల్లో రాలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. విజయసాయిరెడ్డికి సీఐడీ సాక్షిగా నోటీసులు జారీ చేసింది. ఆయన పద్దెనిమిదో తేదీన హాజరు కావాల్సి ఉంది. అయితే తాను పదిహేడునే వస్తానని సీఐడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హఠాత్తుగా గురువారం ఉదయం అనివార్య కారణాలతో తాను రావడం లేదని సమాచారం ఇచ్చారు. సీఐడీ అధికారులు ఈ సమాచారాన్ని సీరియస్ గా తీసుకుంటారో లేదో కానీ.. ఆయన కోసం శుక్రవారం ఎదురు చూసే అవకాశాలు ఉన్నాయి. లిక్కర్ స్కాంలో మరో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డికి కూడా సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శనివారం విచారణకు రావాలని మిథున్ రెడ్డికి సీఐడీ సిట్ నోటీసులు పంపింది. ఆయనకు రిలీఫ్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరిస్తే సుప్రీంకోర్టుకెళ్లారు. అక్కడ ముందస్తు బెయిల్ లభించింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ మిథున్ రెడ్డి మాత్రం శనివారం తనకు చాలా పనులు ఉన్నాయని.. ఆ పనుల్లో సీఐడీ విచారణ లేదని అంటున్నారు. రాజ్ కసిరెడ్డి కోసం సీఐడీ సిట్ అధికారులు హైదరాబాద్‌లో వెదుకుతు న్నారు. ఆయన ఇళ్లు, కార్యాలయాలతో సహా బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. అయితే ఆయన దొరకలేదు. ఆయనకు నాలుగోసారి నోటీసులు జారీచేశారు. హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ లభించనప్పటి నుండి రాజ్ కసిరెడ్డి పరారీలో ఉన్నారు. రాజ్ కసిరెడ్డికి ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం దాటిపోయే అవకాశాలు దాదాపుగా ఉండవు. అంతకు ముందే ఆయన విదేశాలకు వెళ్తే ఏమీ చేయలేరు..కానీ ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు. లిక్కర్ స్కాం చాలా సీరియస్ ఇష్యూ అని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దర్యాప్తు సంస్థల్లో మాత్రం అంత దూకుడు కనిపించడం లేదు. నోటీసులు జారీ చేస్తున్నారు కానీ.. ఒక్కరంటే ఒక్కరూ హాజరు కాకపోవడం.. దర్యాప్తు సంస్థలు కూడా అతం సీరియస్ గా తీసుకోకపోవడం చర్చనీయాంశమవుతోంది.

**సీబీఐకి కేసు**

ఆంధ్రప్రదేశ్‌లో మద్యం విధానం పేరుతో జరిగింది ఘోరమైన దోపిడీ అని టీడీపీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. మద్యం విధానం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని చీప్ లిక్కర్ ను అత్యంత ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల్ని నిలువు దోపిడీ చేశారని అనేక సార్లు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ఒక్క పాత బ్రాండ్ అమ్మకానికి లేదు. అన్నీ వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే ఊరూపేరూ లేని మద్యాన్ని అమ్మారు. టార్గెట్లు పెట్టి మరీ అమ్మించారు. వాటిలో విష రసాయనాలు ఉన్నాయని నివేదికలు వచ్చినా పట్టించుకోలేదు. నగదు లావాదేవీలు మాత్రమే జరిపారు. మద్యం దుకాణాల్లో వైసీపీ నేతలు మాత్రమే ఉన్నారు. మద్యం తయారీ , రవాణా, అమ్మకాలు మొత్తం వైసీపీ గుప్పిట్లో ఉన్నాయి. మద్యం ఎవరు తయారు చేశారు..ఎవరి గుప్పిట్లో తయారీ ఉంది.. వంటి వివరాలన్నీ బయటకు వచ్చాయి. స్వయంగా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా గతంలో బయట పెట్టారు. ఇప్పటికే కేంద్రానికి లెక్క లేనన్ని ఫిర్యాదులు అందాయి. ఆధారాలతో సహా టీడీపీ ఫిర్యాదు చేసింది. రఘురామ స్వయంగా ల్యాబుల్లో మద్యాన్ని టెస్టులు చేయించి రిపోర్టులు కేంద్రానికి సమర్పించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రముఖ మద్యం కంపెనీలు కూడా .. కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. గడిచిన ఐదేళ్లలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. దీంతోపాటు విద్యుత్ సెక్టార్‌లో స్మార్ట్ మీటర్లు, %్రూూ%ల్లో భారీ కుంభకోణాలు జరిగినట్లు బీజేపీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు చెప్పారు. సాంఘీక సంక్షేమ శాఖలోనూ అవినీతి జరిగిందని, వైసీపీ అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు వెల్లడించారు. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆమె లేఖ రాశారు. ఈ మేరకు.. లిక్కర్ పేరుతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని, ఏపీలో నాణ్యమైన లిక్కర్ అందించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. పురందేశ్వరి ప్రధానంగా లిక్కర్ కేసుపైనే దృష్టి పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోగానే బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి పారిపోయే ప్రయత్నం చేశారు. తనతో పాటు చాలా రికార్డుల్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన దొరికిపోయారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది. రైల్వే సర్వీస్‌కు చెందిన ఆయనను వైసీపీ నేతలు ఏపీకి పిలిపించి.. ఆయన కేంద్రంగానే మద్యం దందా చేశారు. వేల కోట్ల ఈ మద్యం స్కాంలో మొత్తం వాసుదేవరెడ్డినే ప్రధాన పాత్రధారి అనే అనుమానాలు . అయితే ఆయన కేవలం సంతకాలకే పరిమితమని.. కొంత కమిషన్ ఇచ్చి మిగతా అంతా నాటి ప్రభుత్వ పెద్దలే తీసుకునేవారని ఆయన సీఐడీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తన జీవితం కూడా పూర్తిగా జైలుకు పరిమితమవుతుందన్న అంచనాతో ఆయన మొత్తం వివరాలు బయట పెట్టేందుకు సిద్ధమయ్యారని అయన అప్రూవర్ గా మారుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి... అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారని అంటున్నారు. ఏపీలో దర్యాప్తు సంస్థలు లిక్కర్ కేసుపై దర్యాప్తు చేస్తే.. అది కక్షసాధింపుగా ప్రచారం చేస్తారు. కానీ సీఐడీ విచారణలో వాసుదేవరెడ్డి వద్ద దొరికిన సాక్ష్యాలకు.. తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో సీబీఐ విచారణచేయిస్తే.. అసలు కింగ్ పిన్ దొరికిపోతారని టీడీపీ నేతలు భావిస్తున్నారు. తాము కక్షసాధింపులకు పాల్పడ్డారనే అపవాదు రాకుండానేరుగా సీబీఐ విచారణకు సిఫారసు చేసే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ నేతలు కూడా ఇదే స్కాంలో విచారణ కోసం పట్టుబడుతూండటంతో.. చంద్రబాబు కూడా సీబీఐకి అప్పగిస్తేనే మంచిదన్న ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తోసంబంధం ఉన్న అరబిందో శరత్ చంద్రారెడ్డి కంపెనీ కూడా ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించినట్లుగా ఇప్పటికే పత్రాలు బయటకు వచ్చాయి. అనుకున్నట్లుగా జరిగితే జగన్మోహన్ రెడ్డి పై సీబీఐ ఫ్రెష్ కేసులు రెడీ చేయడం ఖాయమేనని అనుకోవచ్చు.

# యాక్టివ్ పాలిటిక్స్ లోకి విజయసాయి



**నెల్లూరు ఏప్రిల్ 18, పెన్ పవర్:** రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్వయంగా ప్రకటించి వైసీపీకి రాజీనామా చేసిన ఆపార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయ పునరాగమనంపై ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయసాయిరెడ్డి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు. అయితే విజయసాయిరెడ్డి ఇన్నాళ్లూ పొలిటికల్ కెరియర్ పై ఆడిన దోబూచులాటకు అతి త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉంది. సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 22వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వచ్చే మే నెల 9న ఎన్నిక నిర్వహిస్తారు. విజయసాయిరెడ్డి..రాజ్యసభ సస్పెన్స్ ఎపిసోడ్ విషయంలో ఓ స్పష్టత రానుంది. ఎందుకంటే వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి చెప్పినా బీజేపీ నుంచి ఆయన కచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే టాక్ రాజకీయవర్గాల్లో తెగ జరుగుతోంది. ఇటీవల కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే తరహాలో కామెంట్ చేయడంతో మరింత ఆసక్తికరంగా మారింది. ఈ విషయమై ఇప్పటి వరకు బీజేపీ మాత్రం ఎలాంటి ప్రకటనగానీ..మాటగానీ మాట్లాడలేదు. కానీ కమలం పార్టీలో కూడా ఇవే తరహా గుసగుసలు, చర్చలు తెగ వినిపిస్తున్నాయంట. దీంతో సాయిరెడ్డి రాజ్యసభకు వెళ్లడం ఖాయమనే టాకే చాలా మందిలో వ్యక్తమవుతోందట. వాస్తవానికి వైసీపీకి రాజీనామా చేసిన సమయంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన అప్పట్లో ఆ ప్రచారాన్ని ఖండించారు. దక్షిణ భారతదేశంలో బలపడాలని చూస్తున్న బీజేపీ.. ఏపీలో వీలైనంత ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్లాన్ చేస్తోందన్న టాక్ నడుస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుని ఆయన రాజీనామా చేసిన స్థానం నుంచే మళ్లీ రాజ్యసభకు పంపాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోందన్న టాక్ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయనను బీజేపీలో చేర్చుకుని ఏపీలో వైసీపీ అసమ్మతి నేతలను పార్టీలోకి లాగాలని బీజేపీ ప్లాన్ చేస్తోందట. అంతేకాదు..ఈ ప్రాంతంలో పలుకుబడి ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుని వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా అవతరించాలని కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే టీడీపీని, జనసేనను విపరీతంగా విమర్శించిన సాయిరెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెబితే దానికి కూటమి అధినేత అయిన చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ఓకే చెప్తే బీజేపీ తరపున విజయసాయిరెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై ఓ పక్క సిట్..మరో పక్క సీఐడి విచారణ కొనసాగుతోంది. లిక్కర్ స్కాంలో తనకు సంబంధం లేదని, ఆ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ అప్పట్లోనే పెద్ద బాంబు పేల్చారు విజయసాయిరెడ్డి. ఇలా వైసీపీ నేతలను ఇరికించేలా ప్రకటనలు చేయడం వెనుక ప్రత్యేక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు అనుమానిస్తున్నారు. గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న కుంభకోణాలపై తాను సహకరిస్తానని కూటమి ప్రభుత్వానికి సంకేతాలివ్వడం..ఇవన్నీ తాను బీజేపీలో చేరేందుకు చేస్తున్న వ్యూహాల్లో భాగమే అన్న చర్చ నడుస్తోంది. అయితే ఈనెల 17న మరోసారి సిట్ ముందు విచారణకు హాజరుకాబోతున్న విజయసాయిరెడ్డి విచారణ తర్వాత ఆరోజు ఏ బాంబు పేల్చుతారో అన్న ఉత్కంఠ కూడా ఉంది. మొత్తానికి విజయసాయిరెడ్డి యూటర్న్ తీసుకొని యాక్టీవ్ పాలిటిక్స్ లోకి వస్తారా లేదా అన్నది కొద్దిరోజుల్లోనే తేలిపోనుందనే టాక్ ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది.

# తంబళ్లపల్లిలో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం

**తిరుపతి, ఏప్రిల్ 18, పెన్ పవర్:** అన్నమయ్య జిల్లా టీడీపీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కొంతకాలంగా రెండువర్గాల మధ్య నివురుకప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఇప్పుడు రచ్చకెక్కడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఎదుటే ఢీ అంటే ఢీ అంటూ రెండువర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు ఘర్షణకు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారట. అయితే రెండు వర్గాలకు ఎంతగా నచ్చజెప్పినప్పటికీ వారు వినకపోవడంతో మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారంట. ఈ వివాదాన్ని టీడీపీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. తంబళ్లపల్లి టీడీపీలో వర్గ విభేదాలు ఎందుకొచ్చాయి? సొంతపార్టీలోనే ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి ఎందుకు వచ్చిందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వివాదం ఎందుకు మొదలైంది..? ఎక్కడ మొదలైందనేది ఓసారి చూస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గం తంబళ్లపల్లి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 చోట్ల టిడిపి విజయం సాధించగా..పుంగనూరు, తంబళ్లపల్లి ఈ రెండు స్థానాలను మాత్రం కోల్పోయింది. పుంగనూరులో వైసీపీ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయం సాధించగా%ఔ%తంబళ్లపల్లిలో పెద్దిరెడ్డి స్వయాన సోదరుడు ద్వారకనాథ రెడ్డి విజయం సాధించారు. 2014లో టీడీపీ తరపున శంకర్ యాదవ్ ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందగా..2019, 2024 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు వైసిపి ఈ స్థానాన్ని దక్కించుకుంది. అప్పటి వరకు నియోజకవర్గ టిడిపి ఇంన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ టికెట్ ఆశించినా జయచంద్ర రెడ్డి అనే కొత్త నేతకు టికెట్ ఇవ్వడంతో ఆయన 10వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత జయ చంద్రా రెడ్డి, శంకర్ యాదవ్ మధ్య విభేదాలు మొదలయ్యాయట. ఎన్నికల తర్వాత తంబళ్లపల్లి వ్యవహారం టీడీపీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందట. శంకర్ యాదవ్, జయ చంద్రారెడ్డిలు ఇద్దరు ఒకే పార్టీలోనే ఉన్నా రెండు వర్గాలుగా విడిపోవడంతో కొంత సమస్యగా మారింది. ఇద్దరూ తమ వర్గాలను అదుపులో పెట్టే ప్రయత్నం చేసినప్పటికీ అప్పుడప్పుడూ వారు బలప్రదర్శనకు ప్రయత్నిస్తూనే ఉన్నారంట. దీంతో ఇద్దరు నేతల మధ్య రాజీ కుదిరించేందుకు పార్టీ అధిష్టానం ప్రయత్నిస్తోంది. అన్నమయ్య జిల్లా మంత్రిగా ఉన్న రాంప్రసాద్ రెడ్డి తంబళ్లపల్లి వ్యవహారాన్ని చెక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ కోసం ఇద్దరూ కలిసి పనిచేయకపోతే అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని పార్టీ పెద్దలు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారంట. ఈ వ్యవహారాన్ని చిలికి చిలికి గాలివానలాగా మార్చొద్దని పార్టీ కోసం ఇద్దరూ సర్దుకుపోవాలని సూచిస్తున్నారంట. తంబళ్లపల్లిలో పార్టీని గాటిన పెట్టేందుకు టిడిపి అధిష్టానం సీరియస్ గా ప్రయత్నిస్తోంది.

# టెట్ తో కలిసి డీఎస్సీ




**విజయవాడ, ఏప్రిల్ 18, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి డీఎస్సీని పక్కా ప్రణాళికతో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అందుకు తగ్గట్టుగానే ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి దరఖాస్తులను రెండు విభాగాలుగా స్వీకరించబోతున్నారని తెలుస్తోంది. డీఎస్సీకి అప్లై చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా కొన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే తప్పులో కాలు వేస్తారు. అంతే కాకుండా అన్ని సర్టిఫికెట్లు కూడా స్కాన్ చేసి పెట్టుకోవాలి. దరఖాస్తు టైంలోనే వాటిని అప్‌లోడ్ చేయాలి. సాధారణంగా డీఎస్సీలో విజయం సాధించిన తర్వాత పోస్టింగ్ తీసుకునే టైంలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్, పాఠశాల ఎంపికను పూర్తి చేస్తారు. కానీ ఈసారి ముందుగానే పాఠశాల ఎంపికను ఇస్తున్నారు. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే టైంలోనే మీరు ప్రభుత్వం, పురపాలక, పంచాయతీరాజ్, ఆదర్శపాఠశాలలు, ఏపీఆర్జేసీ, సంక్షేమ శాఖ నిర్వహించే పాఠశాల్లో దేనిలో ఆసక్తి చూపిస్తారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి ప్రయార్టీ ఇస్తారు. దీని ఆధారంగా మీరు డీఎస్సీలో ఎంపికైన తర్వాత పోస్టింగ్ ఇస్తారు. తర్వాత మార్చుకోవడానికి వీలు ఉండదు. దీన్ని డీఎస్సీ అప్లికేషన్ పార్ట్ ఏలో పెడుతున్నారు. ఇక పార్ట్ బీలో మీ వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏడో తరగతి నుంచి బీఈడీ వరకు అన్ని సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి. దీంతోపాటు కుల, పీహెచ్, ధ్రువీకరించే సర్టిఫికెట్లను కూడా సిద్ధం చేసుకోవాలి. అందుకే ముందుగానే వీటిని సిద్ధం చేసుకోవడం ఉత్తమం అని అధికారులు చెబుతున్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రెవెన్యూ ఆఫీసులు కిక్కిరిసిపోతాయని అంటున్నారు. ముందుగానే అప్లై చేసుకొని సద్ధంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. మొదటి నుంచి చెబుతున్నట్టుగానే 16,347 ఉద్యోగాలతో నార్మల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఈ మధ్య ప్రకటించిన 2,260 ప్రత్యేక విద్య టీచర్ పోస్టులను తర్వాత భర్తీ చేస్తారు. ఈ రెండింటిని కలపడం లేదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ప్రిపేర్ అయ్యేందుకు స్పెషల్ బీఈడీ విద్యార్థులకు సమయం ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్న ప్రభుత్వం 45 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయనుంది. టెట్ పెట్టి చాలా కాలం అవుతున్నందున రెండూ కలిపి నిర్వహించాలని డిమాండ్ అభ్యర్థుల నుంచి వస్తోంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం డీఎస్సీ మాత్రమే నిర్వహించాలని చూస్తోంది. ఇప్పటికే ఆలస్యమైనందున రెండింటినీ కలిపే ఆలోచన లేనట్టుగానే చెబుతోంది.

# గోశాలలో ఏం జరుగుతోంది...

**తిరుమల, ఏప్రిల్ 18, పెన్ పవర్:** తిరుమల గోశాలలో భారీ సంఖ్యలో ఆవులు చనిపోయాయని వైసీపీ ఆరోపణలు చేస్తుంటే అలాంటివి జరగలేదని టీటీడీతోపాటు , కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న శ్రీవెంకటేశ్వర గోసంరక్షణ శాలను 1956లో ఏర్పాటు చేశారు. గోవులను రక్షించేందుకు, తిరుమలలో వినియోగించే పాలు ఇతర ఉత్పత్తుల కోసం ఇక్కడ ఈ గోశాలను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ కోసం 2004లో శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టును ఏర్పాటు చేశారు. దీన్ని మొదట డైరీ ఫామ్‌గా స్టార్ట్ చేశారు. తిరుపతికి సమీపంలో 400 ఎకరాల్లో ఉందీ గోశాల. ఈ గోవులకు సంబంధించిన పూర్తి బాధ్యతలు టీటీడీ చూసుకుంటుంది. ఇప్పుడు 200లకుపైగా ఆవులు ఉన్నాయనే మరో మూడు వందలు రాబోతున్నట్టు టీటీడీ అధికారులు చెబుతున్నారు. వాటి సంరక్షణకు మాత్రం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు టీటీడీ చెబుతోంది. ఇక్కడి ఆవుల పరిరక్షణకు ప్రత్యేకంగా లేటెస్ట్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని నియమించారు. ఈ గోశాలలో రోజుకు నాలుగు వేల లీటర్ల వరకు పాలు ఉత్పత్తి అవుతున్నట్టు తెలుస్తోంది. టీటీడీకి చాలా మంది భక్తులు భారీగా విరాళాలు ఇస్తుంటారు. కొందరు నగదు రూపంలో మరికొందరు ఆభరణాల రూపంలో ఇంకొందరు భూముల రూపంలో విరాళాలు ఇస్తుంటారు. మరికొందరు భక్తులు గోవులను కూడా స్వామికి సమర్పిస్తుంటారు. టీటీడీకి ఆవులను దానం చేయడానికి ఓ ప్రక్రియ ఉంటుంది. హుండీలో డబ్బులు వేసినంత ఈజీగా ఇది ఉండదు. మీరు అవును దానం చేయాలంటే ముందుగా టీటీడీ కాల్ సెంటర్ 0877-22777777 నెంబర్‌కు పోన్ చేయాల్సి ఉంటుంది. వారికి పూర్తి వివరాలు చెప్పి అపాయింట్మెంట్ తీసుకోవాలి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ లేదా టీటీడీ అధికారులను సంప్రదించవచ్చు. లేకుంటే శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్ట్ ను కూడా సంప్రదించి ఆవులు దానం చేయవచ్చు. టీటీడీ తీసుకొచ్చిన గోవింద తిరుపతి తిరుమల యాప్ ద్వారా కూడా వివరాలు పొందుపరిచి గోవులను దానం చేయవచ్చు. ఇలా అపాయింట్మెంట్ తీసుకున్న తర్వాత మీరు దానం చేయాలనుకునే ఆవును గోశాలకు తరలించాలి. ఇలా తరలించిన ఆవులకు అక్కడి అధికారులు రకరకాల పరీక్షలు చేస్తారు. బ్రూసెల్లోసిస్ పరీక్షల్లో నెగటివ్ వచ్చే ఆవు ఆరోగ్యంగా ఉంటేనే స్వీకరిస్తారు. అందులోనీ దేశీయ జాతి అవులను మాత్రమే దానంగా స్వీకరిస్తారు. గోవులతోపాటు నగదు విరాళం ఇచ్చే వాళ్లకు గోకులాష్టమిరోజున గోపూజలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ప్రత్యేక దర్శనం కూడా ఉంటుంది. తిరుమల స్వామి వారికి రెగ్యులర్‌గా జరిగే పూజల్లో ఈ గోశాల నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థాలనే ఎక్కువగా వాడుతుంటారు. తిరుమల గోశాల నుంచి వచ్చే పంచగవ్వ ఉత్పత్తులను నమామి గోవింద పేరుతో విక్రయిస్తున్నారు.

# మరో వివాదంలో దువ్వాడ



**శ్రీకాకుళం, ఏప్రిల్ 18, పెన్ పవర్:** సిక్కోలు రాజకీయాల్లో దువ్వాడ శ్రీనివాస్ రూటే సెపరేటు. వైసీపీ నేతగా ఉన్న ఆయన రోజుకో వివాదంలో చిక్కుకుంటూ పాలిటిక్స్ లో హాట్ టాపిగ్గా మారుతున్నారు. ఇప్పటికే కుటుంబ వివాదంలో చిక్కుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారమే రేపారు. అది కాస్తా సర్దుమనిగిందకునేలోపే తాజాగా ఆయన తీసుకున్న డాక్టరేట్ పెద్ద దుమారమే రేపింది. ఊరు పేరు లేని యూనివర్శిటి, యూజీసీ అనుమతి లేని యూనివర్శిటి నుండి డాక్టరేట్ తీసుకున్నారంటూ ఆయన ప్రత్యర్థులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ చేశారట. ఆ వివాదం ముగిసేలోపే ఆయన ఇంటికి పవర్ కట్ మరో వివాదంగా మారింది. దువ్వాడ శ్రీనివాస్ ఇంటి కరెంట్ బిల్లులు కట్టలేదని పవర్ కట్ చేశారట విద్యుత్ శాఖ అధికారులు. దీంతో ఆ అధికారికి ఫోన్ చేసిన దువ్వాడ..నోటికి ఎంత వస్తే అంతలా మాట్లాడారంటా. దళిత అధికారిపై ఇలా దుర్భాషలేంటంటూ లీకైన ఆడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఇలా దువ్వాడ ఏం చేసినా అది వివాదాలకు, కాంట్రవర్సీలకు దారి తీస్తుండటం ఇటు వైసిపి అధిష్టానానికే కాదు అటు ఆయన అనుచరులకు సైతం మింగుడు పడటంలేదట. దువ్వాడను నిత్యం వివాదాలు వెంటాడుతుండడంతో పార్టీ అధిష్టానం కూడా ఆయనపై చర్యలకు దిగుతోంది. కుటుంబ వివాదంతో పార్టీకి భారీగా డ్యామేజి అవుతుందని భావించిన వైసిపి ఆయన్ని టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించింది. ఆ బాధ్యతలను%ఔ%ఇటీవల ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్ కి అప్పగించారు. దీంతో అప్పటి నుండి దువ్వాడ శ్రీనివాస్ పార్టీకి అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారట. పార్టీ కార్యక్రమాలకు పిలుపునిచ్చినా కూడా వాటికి దూరంగా ఉంటూ సొంత వ్యవహారాలనే చక్కబెట్టుకుంటున్నారంట. అంతేకాదు దువ్వాడ భార్య వాణి సైతం దువ్వాడకు చెక్ పెట్టేందుకు టెక్కలి వైసీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ తో కలిసి పనిచేస్తున్నారంట. ఓ వైపు కుటుంబ వివాదాలు..మరో వైపు వరుసగా చుట్టుముడుతున్న కాంట్రవర్శిలు..ఇలా దువ్వాడకు ముందు నుయ్యి..వెనక గొయ్యిలా మారిందంటున్నారు ఆయన కేడర్. వరుస వివాదాలు వెంటాడుతున్న దువ్వాడ ప్రస్తుతం తన సహచరి దివ్వల మాదురితో కలిసి వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించారంట. అక్కడ బిజిగా ఉంటూనే కాంట్రవర్శిలకు మాత్రం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూనే ఉన్నారు దువ్వాడ శ్రీనివాస్.

# ఇప్పటికే ఓటమి బాధలో ఉన్నామంటే మళ్లీ ఇదొకటి: IPL వదిలి వెళ్లిపోతున్న కమిన్స్..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18లో అంచనాల మేర రాణించడంలో విఫలమైన సన్?రైజర్స్ హైదరాద్?కు మరో షాక్ తగలనుందా..? వరుస ఓటముల బాధలో ఉన్న జట్టును వీడి కెప్టెన్ కమిన్స్ మధ్యలోనే వెళ్లిపోతున్నాడా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇందుకు కారణం కమిన్స్ భార్య రెబెకా సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్టే. గురువారం (ఏప్రిల్ 17) వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, ఎస్ఆర్?హెచ్ తలపడ్డాయి. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో విఫలమైన హైదరాబాద్ ఈ మ్యాచులో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్ అనంతరం కమిన్స్ భార్య రెబెకా ఎయిర్?పోర్టులో రెండు ఫోటోలను షేర్ చేసింది. అందులో ఒకటి లగేజ్ కాగా.. మరొకటి కమిన్స్?తో కలిసి ఉన్న ఫొటో. "గుడ్ బై ఇండియా. ఈ అందమైన దేశాన్ని సందర్శించడం మాకు చాలా ఇష్టం" అని ఈ ఫొటోకు ట్యాగ్ లైన్ రాసుకొచ్చింది. ఈ ఫొటో చూసిన ఎస్ఆర్?హెచ్ అభిమానుల్లో గందరగోళం మొదలైంది. కెప్టెన్ కమిన్స్ ఐపీఎల్ వదిలి సొంత దేశానికి వెళ్తున్నాడా అని అనుమానపడుతున్నారు. దాదాపు ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న హైదరాబాద్?కు కెప్టెన్ కమిన్స్ మధ్యలో వెళ్లడం మరో ఎదురు దెబ్బేనని ఫ్యాన్స్ బాధపడుతున్నారు.ద అయితే.. ఎస్ఆర్ హెచ్ తమ తదుపరి మ్యాచ్? ఏప్రిల్ 23న ఆడనుంది. దీంతో వారం రోజుల గ్యాప్ వచ్చింది. ఈ వన్ వీక్ హాలీ డే కోసమే కమిన్స్ వెళ్లి ఉండవచ్చని టాక్. ఐపీఎల్ లేదా హైదరాబాద్ ఫ్రాంచైజీ ఇప్పటివరకు కమిన్స్ టోర్నీ నుంచి వైదొలగడం గురించి ఎటువంటి ప్రకటన చేయలేదు.

దీంతో కమిన్స్ ఆడుతాడా..? లేదా..? అన్న దానిపై సస్పెన్స్ నెలకొంది. ఇక, కమిన్స్ కెప్టెన్సీలో ఇప్పటి వరకు ఏడు మ్యాచులు ఆడిన ఎస్ఆర్ హెచ్ కేవలం రెండు విజయాలు మాత్రమే సాధించి.. ఐదు గేముల్లో ఓటమి పాలైంది. అటు కెప్టెన్సీ.. ఇటు బౌలింగ్ రెండు విభాగాల్లో కమిన్స్ అంచనాలను అందుకోలేకపోతున్నాడు. ఈ సీజన్‌లో కమ్మిన్స్ ఇప్పటివరకు 7 మ్యాచుల్లో 10.22 ఎకానమీతో కేవలం 7 వికెట్లు మాత్రమే పడగొట్టి తన స్థాయిదగ్గ ప్రదర్శన చేయడం లేదు. అయితే.. కమ్మిన్స్ %శ్రూా% 2025 తర్వాత తన దేశం తరుపున ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడాల్సి ఉంది. ఎలాగూ ఈ సీజన్లో ఎస్ఆర్?హెచ్ ప్లే ఆఫ్స్?కు చేరుకోవడం కష్టమే. సో.. మధ్యలోనే ఐపీఎల్ వీడి వెళ్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# జూనియర్ ఏబీడీ వచ్చేస్తున్నాడు.. చెన్నై జట్టులోకి విధ్వంసకర ప్లేయర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18 ఎడిషన్?లో దారుణంగా విఫలమవుతోన్న చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అభిమానులకు ఓ గుడ్ న్యూస్. జూనియర్ ఏబీ డివిలియర్స్?గా పేరుగాంచిన దక్షిణాఫ్రికా యంగ్ ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరాడు. పేసర్ గుర్జప్నీత్ సింగ్ స్థానంలో డెవాల్డ్ బ్రెవిస్?ను తీసుకుంది చెన్నై. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం (ఏప్రిల్ 18) ఈ విషయాన్ని చెన్నై అఫిషియల్?గా అనౌన్స్ చేసింది. ఫైర్ పవర్?ను జట్టులోకి తీసుకువస్తున్నట్లు ట్వీట్ చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ కూడా తన సోషల్ మీడియా అకౌంట్లో ఎల్లో కలర్ (సీఎస్కే జెర్సీ కలర్)ను షేర్ చేసి చెన్నై జట్టులో భాగంగా కాబోతున్నట్లు వెల్లడించాడు.

తమిళనాడుకు చెందిన ఎడమచేతి వాటం పేసర్ గుర్జప్నీత్ సింగ్?ను మెగా వేలంలో సీఎస్కే రూ.2.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే.. అనివార్య కారణాల వల్ల అతడు ఐపీఎల్ కు దూరం కావడంతో అతడి స్థానంలో డెవాల్డ్ బ్రెవిస్?ను తీసుకుంది చెన్నై. ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఒక్క జట్టు 8 మంది విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. చెన్నై జట్టులో ప్రస్తుతం ఏడుగురు ఫారెన్ ప్లేయర్స్ ఉన్నారు. మరొకరిని తీసుకునే వెసులుబాటు ఉండటంతో డెవాల్డ్ బ్రెవిస్ తీసుకుంది చెన్నై. ఒక వైపు వరుస ఓటములు, మరోవైపు ఫామ్ లో ఉన్న కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా టోర్నీకి దూరం కావడం చెన్నైకు దెబ్బ మీద దెబ్బగా మారింది. ఈ తరుణంలో విధ్వంసకర ప్లేయర్, జూనియర్ ఏబీడీ డెవాల్డ్ బ్రెవిస్ జట్టులోకి రావడం చెన్నైకి కాస్తా రిలీఫేనని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వరుస ఓటములతో ఢీలాపడ్డ సీఎస్కేను డెవాల్డ్ బ్రెవిస్ ఏ మేరకు ఆదుకుంటాడు చూడాలి మరీ. ఇక.. ఈ సీజన్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది సీఎస్కే.




**బ్రెవిస్ ఐపీఎల్ కెరీర్:**
లాస్ట్ రెండు సీజన్లలో ఐపీఎల్?లోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ టీముల్లో ఒకటైన ముంబై ఇండియన్స్ తరుపున ఆడాడు డెవాల్డ్ బ్రెవిస్. ఐపీఎల్ లో మొత్తం 10 మ్యాచులు ఆడిన బ్రెవిస్.. 133.72 స్ట్రైక్ రేట్‌తో 230 పరుగులు చేశాడు. అంచనాల మేర రాణించకపోవడంతో ముంబై బ్రెవిస్ ను రిటైన్ చేసుకోకుండా మెగా వేలానికి వదిలేసింది. అయితే.. మెగా వేలంలో అనూహ్యంగా ఈ 21 ఏళ్ల డేరింగ్ అండ్ డాషింగ్ బ్యాటర్?ను ఏ ఫ్రాంఛైజ్ కొనుగోలు చేయకపోవడంతో అన్ సోల్డ్?గా మిగిలిపోయాడు. ప్రస్తుతం చెన్నై మిడిలార్డర్ బలహీనంగా మారడంతో బ్రెవిస్ ను రూ.2.20 కోట్లకు చెన్నై జట్టులోకి తీసుకుంది. సీఎస్కే తరుపున బ్రెవిస్ మూడో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చే అవకాశం ఉంది.

# సంజు.. నువ్వు సీఎస్కేకు వచ్చేయ్: ఫ్యాన్స్ కామెంట్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ సంజుశాంసన్‌ల మధ్య విభేదాలు తలెత్తినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దీనికి కారణం సూపర్ ఓవర్ ఫలితమని తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో తొలి సూపర్ ఓవర్ రాజస్థాన్ రాయల్స్ – ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌పై ఢిల్లీ విజయం సాధించింది. ఇదే కారణమని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. సంజు శాంసన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ )కు వచ్చేయమని సూచనలు చేశారు. అసలేం జరిగిందంటే?ఢిల్లీతో సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు రియాన్ పరాగ్, షిమ్రోన్ హెట్‌మయెర్ వచ్చారు. యశస్వి జైస్వాల్‌ను రెండో వికెట్‌గా పంపించారు. సాధారణంగా సంజుశాంసన్ ఓపెనర్‌గా వస్తాడు. కానీ పక్కటెముకల నొప్పి కారణంగా సంజు బరిలోకి దిగలేదు. ఢిల్లీ బౌలర్ మిచెల్ స్టార్క్ బౌలింగ్ వేశాడు. సూపర్ ఓవర్‌కు ముందు కోచ్ ద్రవిడ్ (%ఝష్ట్రబశ్రీ ఱతీఱజఱఱ%) తన జట్టు సభ్యులతో మాట్లాడుతూ కనిపించాడు. కెప్టెన్ సంజు (%ఝఱఅయబ ఝఎంశీఅ%) మాత్రం డగౌట్‌కు కాస్త దగ్గరగా ఉన్నాడు. దగ్గరకు రమ్మని సంజును ఆహ్వానించినా.. వెళ్లలేదు. అతడిని బ్యాటింగ్‌కు వద్దనుకొని మేనేజ్‌మెంట్ భావించిందని.. అందుకే, సంజు డిస్సషన్ వద్దకు వెళ్లలేదని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో అభిమానులు సంజును కెప్టెన్సీని వదిలేయమని సూచించడంతోపాటు జట్టును మారిపోవాలని కోరారు.



**"ద్రవిడ్‌తో సంజు శాంసన్‌కు ఎప్పుడూ సమస్యగానే ఉన్నట్లుంది. భారత జట్టులో ఉన్నప్పుడూ ఇదే పరిస్థితి"**

"సంజు ఫ్రాంచైజీని వదిలేయ్. అక్కడ విలువ లేనప్పుడు ఉండటం వృథా. సీఎస్కే తరఫున మేం ఆహ్వానిస్తున్నాం. ఇక్కడ నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది"

"వీరి మధ్య ఏదో లడాయి ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. మేనేజ్‌మెంట్ సంజును పట్టించుకోవడం లేదు. ఆ విషయం ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో స్పష్టంగా కనిపించింది"

"కెప్టెన్ నిర్ణయం ఏంటనేది మేనేజ్‌మెంట్‌కు అవసరం లేదనుకుంటా. రియాన్‌ను ఎప్పుడు హైలైట్ చేద్దామా? అనే ఉద్దేశం కనిపిస్తోంది. సంజు ఆలోచనలను కూడా పట్టించుకోకపోవడం దారుణం""రాజస్థాన్ జట్టులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడానికి ప్రధాన కారణం రియాన్ పరాగ్. కెప్టెన్సీ కోసమే ఇదంతా డ్రామా జరుగుతోంది. మేమంతా సంజుశాంసన్ వెనకే ఉంటాం. రాజస్థాన్‌ను విజయవంతంగా నడిపిస్తోన్న కెప్టెన్ సంజును పట్టించుకోకపోవడం సరికాదు"

# కృతి షెట్టి.. డెనిమ్ స్కర్ట్ లో హీటెక్కించేచేసిందిగా..

టాలెంట్ తో పాటు గ్లామర్, స్టైల్ పరంగా కూడా కృతి షెట్టి ఎప్పుడూ ఫ్రంట్‌లోనే ఉంటుంది. 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు తన లేటెస్ట్ లుక్‌తో మరోసారి సోషల్ మీడియాలో ఫుల్ అటెన్షన్ దక్కించుకుంది. ఓ బ్రాండెడ్ హూడీ, షార్ట్ డెనిమ్ స్కర్ట్, స్టయిలిష్ యెల్లో షూస్ లో కృతి ఇచ్చిన స్టన్నింగ్ పోస్టులు ట్రెండింగ్‌లోకి వచ్చాయి.ఇన్‌డోర్ లో సాఫ్ట్ లైట్ ఎఫెక్ట్ తో తీసిన ఈ ఫోటోలు.. కృతి ఫ్యాషన్ సెన్స్ ఎంత మోర్డన్‌గా మారిందో చూపిస్తున్నాయి. ఆమె వేసుకున్న క్రీమ్ కలర్ హూడీపై ఉన్న డిజైన్, హెయిర్ స్టైల్, అలాగే జీన్స్ షార్ట్‌పై వేసుకున్న పోజ్ లు ఫ్యాన్స్ కి కొత్తగా అనిపించాయి. ముఖ్యంగా మినిమల్ మేకప్ లోనూ ఆమె ఫేస్ గ్లో, ఎక్స్‌ప్రెషన్స్ అసలు మిస్ కాలేదని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.కృతి ఈ ఫోటోషూట్ ద్వారా ప్రముఖ బ్రాండ్ కి ప్రమోట్ చేస్తోంది. ఇది కృతి కెరీర్ లో బ్రాండింగ్ పరంగా మరో ముందడుగుగా భావించవచ్చు. ఇక ఉప్పెన అనంతరం అమ్మడు అవకాశాలు బాగానే అందుకున్నా హిట్స్ అయితే పెద్దగా రాలేదు. ఇక సక్సెస్ లేకున్నా ఫ్యాషన్ రంగంలో కూడా బ్రాండ్ అంబాసిడర్‌గా అడుగులు వేస్తోంది.ఇటీవల కృతి తక్కువ సినిమాలు చేస్తోందన్న కామెంట్లు వచ్చినా.. ఆమె ఫోటోషూట్లు మాత్రం నిత్యం హైలైట్ అవుతున్నాయి. ఈ లేటెస్ట్ లుక్ చూసినవాళ్లంతా.. "ఫ్యాషన్ కి న్యూ డెఫినిషన్ ఇచ్చింది కృతి షెట్టి" అంటూ కామెంట్లు పెడుతున్నారు. అంతే కాదు, "ఈ యంగ్ హీరోయిన్‌ను త్వరలో మల్టీలాంగ్వేజ్ ప్రాజెక్ట్స్‌లో చూసే అవకాశాలు ఉన్నాయంటూ" టాక్ వినిపిస్తోంది.కృతి ఫోటోలు నెటిజన్లను ఎంతగా ఆకట్టుకున్నాయో ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా అంతే ఆకర్షణీయంగా ఉంది "మీరు ఆకర్షించాలనుకునే శక్తిగా ఉండండి.". మొత్తానికి స్పోర్టీ లుక్‌లో కృతి షెట్టి.. మరోసారి ట్రెండింగ్ స్టైల్ ఐకాన్‌గా ముద్ర వేసిందనడంలో సందేహమే లేదు. మరి అమ్మడికి రానున్న రోజుల్లో ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

**లైట్ శారీలో రూహీ సింగ్ ఫ్యాషన్ ఎరాను బయటకు తీసుకొచ్చింది**





**కేథరీన్ త్రెసా యూత్‌ఫుల్ వైబ్‌ని చంపింది**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com